@vaartanews @mvnewstv
IN MEDIA PUBLICATION PVT LTD
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
MANA MI VARTA NEWS
www.mivaartanews.com
TGBIL/25/A0512
మంగళవారం
13 అక్టోబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
సంపుటి : 02
సంచిక :102
పేజీలు : 12 వెల : 5/-




PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

# బీజేపీ వ్యతిరేకుల ఓట్లను తొలగించే కుట్రలు

- ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు!
- కేంద్రంలోని మోదీ సర్కార్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- ఎస్ఐఆర్ పేరుతో బీజేపీ వ్యతిరేకుల ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపణ
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్
- ఓటు హక్కుల పరిరక్షణకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టీకరణ
- యువత, నిరుద్యోగులు, పేదల ఓట్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని వ్యాఖ్య



న్యూఢిల్లీ

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఆదాయపు పన్ను శాఖ (ఐటీ)లను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయని, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని (ఈసీ) కూడా అదే తరహాలో వాడుకుంటున్నారని విమర్శించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అడ్డం పెట్టుకుని భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఉన్న ప్రజల ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. దిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, దానిని కాపాడేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి పోరాటం

- మిగతా 10లో



## ముగిసిన జంతర్ మంతర్ శకం

- చారిత్రక పోరాటాలకు సజీవ సాక్ష్యం
- 1993 జైల్ భరో కార్యక్రమం నుంచి 2026 నీట్ పేపర్ లీకేజీ వివాదాల వరకు ఎన్నో కీలక ప్రజా ఉద్యమాలకు జంతర్ మంతర్ వేదికైంది
- ఇప్పుడు కేంద్ర హోంశాఖ ఆదేశాలతో ప్రస్థానం ముగిసిపోయింది.



## ఆరు రాష్ట్రాలు.. కొత్త బాధ్యతలు

- కేంద్రం కీలక నిర్ణయం..
- ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు!
- కేరళ నుంచి తమిళనాడుకు అర్లేకర్ బదిలీ..
- కేరళ గవర్నర్‌గా ఓం ప్రకాశ్ మాథూర్
- కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, సిక్కింలకూ కొత్త నియామకాలు

న్యూఢిల్లీ

దేశంలోని ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు కేరళ, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకు సంబంధించి గవర్నర్ల నియామకాలు, బదిలీలపై రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పుల్లో భాగంగా ఇప్పటికే గవర్నర్లుగా పనిచేస్తున్న కొందరికి ఇతర రాష్ట్రాల బాధ్యతలు అప్పగించగా,

- మిగతా 10లో



## బంగాళాఖాతంలో అల్పపీడనం

- దక్షిణ కోస్తా, రాయలసీమకు భారీ వర్ష సూచన
- దక్షిణ అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం
- రానున్న రోజుల్లో అల్పపీడనంగా మారే అవకాశం
- అక్టోబర్ 14 నుంచి దక్షిణ కోస్తాంధ్ర, తమిళనాడులో భారీ వర్షాలు
- రాయలసీమ, కేరళ, కర్ణాటకలోనూ విస్తారంగా వానలు కురిసే సూచన
- ఈశాన్య రుతుపవనాల రాకకు అనుకూల పరిస్థితులు

## భారత్‌లోకి చొరబడేందుకు యత్నం

- మందుపాతర పేలి లష్కరే కీలక కమాండర్ సహా నలుగురు ఉగ్రవాదులు మృతి!
- కృష్ణ ఘాటిలో మందుపాతరల పేలుడులో నలుగురు ఉగ్రవాదులు మృతి
- మృతుల్లో లష్కరే తోయిబా కమాండర్ మహమ్మద్ ఫైజాన్ ఉన్నట్లు సమాచారం
- పూంఛ్ జిల్లాలో ఎల్ఓసీ వెంబడి భద్రత కట్టుదిట్టం
- సత్వాల్-నాకి ప్రాంతంలోనూ పేలుడు కలకలం



## రాజ్యాంగ సంస్థలను దూషించడం దారుణం

- కాంగ్రెస్ ఓ దిశానిర్దేశం లేని పార్టీ
- సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ఇండియా కూటమి నేతలు నిరసన చేపట్టడంపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందన
- రాజ్యాంగ సంస్థలను బహిరంగంగా దూషించడం సరికాదు
- ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉంది



## పట్టభద్రుల ఓటు నమోదు కోసం ఓటరుకార్డు తప్పనిసరి కాదు

- సీఈఓ సుదర్శన్‌రెడ్డి తెలిపారు
- ఓటరు కార్డు లేదన్న కారణంతో గ్రాడ్యుయేట్లు సమర్పించిన ఫారం-18ను రిజెక్ట్ చేయకూడదు
- ఈ ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హత పొందాలంటే, పట్టభద్రులు తమ డిగ్రీని పూర్తి చేసి ఈ ఏడాది నవంబర్ 1 నాటికి మూడేళ్లు పూర్తయి ఉండాలి
- దీంతో పాటు ముందుగా పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది
- ఈ ప్రక్రియలో భాగంగా వారి వివరాలతో 'ఫారం-18'ను నింపాల్సి ఉంటుంది






## కోర్టు పరిశీలనలో ఉన్న అంశాలపై సమావేశం నిర్వహించడం న్యాయ నైతికతకు విరుద్ధం

- కాంగ్రెస్ సీనియర్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ లేఖ
- 'సుప్రీంకోర్టుకు ఆ విషయంలో ఎలాంటి అధికారాల్లేవ్'
- "న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి చర్చించడం అనుచితం
- అలాగే, ఆయా అంశాలపై కోర్టులో భౌతికంగా లేదా ఆన్‌లైన్ ద్వారా పిటిషన్ దాఖలు చేయాలి

# భద్రతకు పెద్దపీట

- ప్రజారవాణా వ్యవస్థలకు అనుసంధానంగా పీఆర్‌టీఎస్!
- ఐటీ కారిడార్‌లో మూడు మార్గాలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రాథమిక సమ్మతి
- హైటెక్‌సిటీ- రాయదుర్గం, కొండాపూర్- ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, రాయదుర్గం- కూకట్‌పల్లి కారిడార్లపై ముందడుగు ।
- నాలుగో మార్గాన్ని మెరుగుపరిచి తీసుకురావాలని అధికారులకు సూచన
- కిలోమీటరుకు రూ.120-180 కోట్ల అంచనా వ్యయం
- భద్రతకే అత్యధిక ప్రాధాన్యం



హైదరాబాద్

నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపడంతో పాటు ప్రయాణికులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక రవాణా వ్యవస్థపై దృష్టి సారించింది. మెట్రోరైలు, ఎంఎంటీఎస్, ఆర్టీసీ వంటి ఇప్పటికే ఉన్న ప్రజారవాణా వ్యవస్థలకు అనుసంధానంగా పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (పీఆర్‌టీఎస్)ను అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అధికారులు ప్రతిపాదించిన నాలుగు కారిడార్లలో మూడింటికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాథమికంగా సమ్మతి తెలిపినట్లు సమాచారం. మరో కారిడార్ ప్రతిపాదనను మరింత మెరుగుపరిచి సమగ్ర నివేదికతో రావాలని అధికారులకు సూచించారు. పీఆర్‌టీఎస్ ఏర్పాటుకు సంబంధించి నాలుగు మార్గాల్లో సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసే బాధ్యతలను ప్రభుత్వం ఇటీవల

- మిగతా 10లో

## ఆసుపత్రుల బిల్లులపై కేంద్రం సీరియస్

- వైద్య సేవల్లో పారదర్శకత పెంచేందుకు కేంద్రం కీలక నిర్ణయం
- ఆసుపత్రుల్లో చికిత్స చార్జీలను స్పష్టంగా ప్రదర్శించాలని రాష్ట్రాలకు ఆదేశం
- రోగులు ముందే ఖర్చుపై అంచనా వేసుకునేందుకు ఈ నిర్ణయం దోహదం
- క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం ఈ నిబంధనలు అమలు చేయాలని సూచన
- విదేశీ రోగులకు అందించే ప్యాకేజీ రేట్లను కూడా ప్రదర్శించాలని విజ్ఞప్తి



# సంపాదకీయం

## జ్ఞానేశ్ ఇష్యూలో కాక్రోచ్‌లకు కాంగ్రెస్ షాక్

కాక్రోచ్ జనతా పార్టీ నుంచి కాంగ్రెస్‌ను కాపాడుకునేందుకు రాహుల్ వేస్తున్న ఎత్తుగడలు ప్రస్తుతానికి తిరుగులేని ఫలితాలనిస్తున్నాయి. నీట్ పేపర్ లీకేజీ ఉద్యమం సందర్భంగా జంతర్ మంతర్ వద్ద బైఠాయించి, ఏకంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కారణమైన కాక్రోచ్ జనతా పార్టీ విపక్ష స్పేస్‌లో అప్పట్లో భారీ మైలేజీని కొల్లగొట్టింది. విద్యార్థి, యువజన ఉద్యమాలను తమ ఖాతాలో వేసుకుంటూ ఆ పార్టీ సృష్టించిన ప్రభంజనం కాంగ్రెస్ ఉనికికే సవాలుగా నిలిచింది. సరిగ్గా అదే అనుభవాన్ని దృష్టిలో పెట్టుకున్న హస్తం పార్టీ అగ్రనాయకత్వం.. కేంద్ర ఎన్నికల సంఘం వివాదంలో ఆ తప్పు మళ్లీ జరగకూడదని పక్కా వ్యూహంతో బరిలోకి దిగింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను టార్గెట్ చేస్తూ కాక్రోచ్‌లు మొదలుపెట్టిన నిరసన స్వరాన్ని కాంగ్రెస్ తెలివిగా తన అధీనంలోకి తీసుకుంది. ప్రస్తుతం జాతీయ మీడియాలోనూ, సోషల్ మీడియా ట్రెండ్స్‌లోనూ కేవలం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల గురించే చర్చ సాగుతోంది. ఆకాశవాణి భవన్ ఆవరణలో 9 గంటల పాటు చెట్టు కింద బైఠాయించడం, జంతర్ మంతర్ వద్ద ప్రియాంక గాంధీ నడిరోడ్డుపై పడుకుని నిరసన తెలపడం, రాహుల్ గాంధీ ఎఫ్ఐఆర్‌లు నా మెడల్స్ అంటూ దూకుడుగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం వంటి పరిణామాలు కాక్రోచ్ పార్టీ పిలుపునిచ్చిన ఆందోళనలను పూర్తిగా నీరుగార్చాయి. కేవలం నిరసనలకే పరిమితం కాకుండా.. రోజూ ఏపీలోని పార్లమెంట్ సభ్యుల నుంచి మొదలుకొని అగ్రనేతల వరకు ఎవరు ఎప్పుడు రోడ్డెక్కాలి, ఎక్కడ డిటెన్షన్ కావాలనే పక్కా డైలీ షెడ్యూల్‌ను కాంగ్రెస్ ముందే సిద్ధం చేసుకుని నడిపిస్తోంది. ఫలితంగా, ఉద్యమ పార్టీగా పేరున్న కాక్రోచ్‌ల నిరసనలకు మీడియాలో కనీస ప్రాధాన్యత కూడా దక్కని పరిస్థితి తలెత్తింది. ధర్మేంద్ర ప్రధాన్ వ్యవహారంలో ఆ ఘనత మొత్తం కాక్రోచ్‌ల ఖాతాలోకి వెళ్లిపోవడంతో చేతులు కాలిన కాంగ్రెస్.. జ్ఞానేశ్ కుమార్ ఇష్యూలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఒకవేళ భవిష్యత్తులో రాజకీయ ఒత్తిళ్ల కారణంగా సీఈసీ రాజీనామా చేయడమో లేక కేంద్రం దిగిరావడమో జరిగితే.. ఆ విజయం కేవలం కాంగ్రెస్ పార్టీ , ఇండియా కూటమి పోరాటం వల్లే సాధ్యమైందనే నేరేటివ్‌ను ప్రజల్లో బలంగా నాటడమే రాహుల్ టీమ్ అసలు లక్ష్యం. సీఈసీ అంశంపై తాము రోడ్లపైకి వచ్చి అరెస్టులు కావడం ద్వారా.. కాక్రోచ్ పార్టీని కేవలం అండర్‌గ్రౌండ్ కార్యకర్తల స్థాయికే పరిమితం చేసి, తామే అసలైన ప్రజాస్వామ్య పోరాట శక్తులమని దేశానికి చాటడంలో కాంగ్రెస్ వ్యూహం ముందడుగు వేసింది. ఈ ఆధిపత్య పోరులో కాక్రోచ్‌లు అంత సులభంగా వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. అక్టోబర్ 10న జంతర్ మంతర్‌ను భారీ ఎత్తున ముట్టడిస్తామని వారు ఇప్పటికే గడువు విధించి, తమ శ్రేణులను ఢిల్లీకి తరలించే సన్నాహాల్లో ఉన్నారు. కానీ, ఆ ముట్టడి రోజున కూడా కాంగ్రెస్ ఊరికే కూర్చునే అవకాశం కనిపించడం లేదు. అప్పటికే పార్లమెంట్ సభ్యులు, కూటమి సీనియర్ నేతలతో కలిసి మరింత పెద్దఎత్తున ప్రత్యక్ష నిరసనలను హోరెత్తించి, కాక్రోచ్‌ల కార్యక్రమాన్ని పూర్తిగా హైజాక్ చేయడానికి కాంగ్రెస్ గ్రౌండ్‌వర్క్ సిద్ధం చేస్తోంది. బీజేపీతో నేరుగా తలపడటంతో పాటు.. విపక్ష స్థానాన్ని ఆక్రమించాలనుకుంటున్న కాక్రోచ్‌లను వెనక్కి నెట్టి, తనే ఏకైక ప్రత్యామ్నాయ శక్తి అని నిరూపించుకోవడమే కాంగ్రెస్ అసలు రాజకీయ పోరాటంగా మారిం జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఢిల్లీ ముట్టడికి పిలుపునిచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కేతో పాటు ముఖ్య నేతలు సౌరభ్ దాస్, అశుతోష్ రాంకాలను కోర్టు విడుదల చేసింది. శనివారం విమానం దిగగానే విమానాశ్రయం నుంచే వారిని ముందస్తుగా కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, ఆదివారం ఉదయం ఢిల్లీ క్యాంట్ మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టారు. ఏడాది పాటు దేశంలో ఎలాంటి శాంతిభద్రతల విఘాతానికి లేదా శాంతిభంగానికి పాల్పడకూడదనే కఠిన షరతుపై రూ.50,000 ముందస్తు బెయిల్ బాండ్‌తో కోర్టు వారికి ఉపశమనం కల్పించింది. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సిజెపి ఈ ఆందోళనకు పిలుపునిచ్చింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాలని భావించినప్పటికీ, పోలీసులు విమానాశ్రయంలోనే దిప్కే బృందాన్ని అదుపులోకి తీసుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. విమానం లోపలికే వచ్చి పోలీసులు తమను అరెస్టు చేస్తున్న దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దిప్కే, ఇది అప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు. జంతర్ మంతర్ వద్ద జనం గుమిగూడకుండా నగరవ్యాప్తంగా భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసిన ఢిల్లీ పోలీసులు, నిరసనకారులను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. శనివారం నాటి ఆందోళనల్లో పలువురు ప్రముఖ రాజకీయ నాయకులతో పాటు సుమారు 3,000 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని అర్ధరాత్రి వేళ విడుదల చేశారు. యూట్యూబర్ ధ్రువ్ రాఠీని కూడా శనివారం రాత్రి పొద్దుపోయాక పోలీసులు విడుదల చేశారు. సిజెపి అగ్రనేతలు విడుదలైనప్పటికీ, ఢిల్లీ వ్యాప్తంగా ఇంకా పోలీసుల పహారా కొనసాగుతోంది. రాజధానిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండటానికి ముందుజాగ్రత్త చర్యలు కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. మరోవైపు, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారని విమర్శిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ నేతలు తమ పోరాటాన్ని చట్టబద్ధంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## తమిళనాడు రాజకీయ వాతావరణంలో

# అపూర్వమైన మార్పు

దక్షిణాది రాజకీయాల్లో, ముఖ్యంగా తమిళనాట గత కొన్ని దశాబ్దాలుగా కనిపిస్తూ వస్తున్న ఒక సంప్రదాయానికి ప్రస్తుత పరిణామాలు పూర్తి భిన్నంగా నిలుస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులో పర్యటించిన ప్రతిసారీ రాజకీయ ఉద్రిక్తత, వ్యతిరేకత సర్వసాధారణంగా జరిగేది. ప్రతిపక్షాలు, కొన్ని ప్రత్యేక సంఘాలు గో బ్యాక్ మోదీ అంటూ నినాదాలు చేయడం, ఆకాశంలో నల్ల బెలూన్లు ఎగరేయడం, రోడ్లపై నల్లజెండాలతో నిరసనలు తెలపడం ఆనవాయితీగా వస్తోంది. కానీ, తాజాగా చెన్నై మెట్రో ఫేజ్-2 ప్రారంభోత్సవం , వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ప్రధాని మోదీ రాష్ట్రంలో పర్యటించిన తీరును పరిశీలిస్తే, తమిళనాడు రాజకీయ వాతావరణంలో అపూర్వమైన మార్పు వచ్చినట్లు స్పష్టమవుతోంది. ఈ సారి ప్రధాని పర్యటనలో ఎలాంటి నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు జరగలేదు చివరికి ఎప్పుడూ వ్యతిరేకించే డీఎంకే సహా ఏ ఇతర రాజకీయ పార్టీ , సంఘం కూడా మోదీ టూర్‌ను వ్యతిరేకిస్తూ నల్లజెండాలు ప్రదర్శించలేదు. ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి సీ. జోసెఫ్ విజయ్ స్వయంగా ప్రధానికి ఘనంగా స్వాగతం పలకడం, ఆ తర్వాత ఇద్దరు నేతలు కలిసి ఒకే వేదికపై కనిపించడమే కాకుండా మెట్రో రైలులో కలియతిరగడం వంటి పరిణామాలు రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచాయి. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పర్యటన ముగియడం తమిళ రాజకీయాల్లో కొత్త ఒరవడికి నాంది పలికింది. ఈ మౌనానికి, నిరసనల విరమణకు రాజకీయ సమీకరణాలే ప్రధాన కారణం. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలనే కోణంలో అధికార పక్షం వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతోంది. కేవలం రాజకీయ విమర్శలు, ఎడతెగని వ్యతిరేకత కంటే రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి ప్రాజెక్టుల సాధనే ముఖ్యమనే భావన క్రమంగా బలపడుతోంది. గతంలో మాదిరిగా కేంద్ర నాయకత్వంపై అనవసరమైన ప్రతిఘటనను పక్కనపెట్టి, ప్రజా సంక్షేమం, మెట్రో వంటి బృహత్తర ప్రాజెక్టుల భాగస్వామ్యం వైపు రాష్ట్ర నాయకత్వం మొగ్గుచూపడం తమిళనాట వస్తున్న సానుకూల మార్పుకు నిదర్శనం. బీజేపీని సంప్రదాయంగా వ్యతిరేకించే డీఎంకేలోనూ మార్పు వచ్చింది. అలా వ్యతిరేకించినా ప్రయోజనం లేకపోవడంతో సైలెంట్ అయిపోయింది. రాబోయే కాలంలో తమిళనాడు రాజకీయ ముఖచిత్రం ఏ విధంగా మారబోతుందో చెప్పడానికి ప్రధాని మోదీ ఈ తాజా పర్యటన ఒక బలమైన సంకేతంగా నిలిచిందని అనుకోవచ్చు.

# తెలుగు గంగ నీటిపై చర్చలు



తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి వస్తున్న తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ పర్యటన తెలుగు, తమిళ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. ప్రతిష్టాత్మక విజయవాడ ఉత్సవ్ 2.0 సాంస్కృతిక వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్య అతిథిగా విజయ్ విచ్చేస్తున్నప్పటికీ.. ఈ పర్యటనకు చాలా ప్రాధాన్యత ఉంది. ఇరు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న అంతర్రాష్ట్ర సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో విజయ్ ప్రత్యేకంగా చర్చలు జరపనున్నారు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కూడా సీఎం విజయ్ ముఖాముఖి భేటీ కానున్నారు. ఈ భేటీలో ప్రధానంగా చర్చకు రానున్న అంశం తెలుగు గంగ నీటి పంపకాలు. చెన్నై నగర దాహార్తిని తీర్చేందుకు ఉద్దేశించిన చారిత్రక ఒప్పందం ప్రకారం తమిళనాడుకు సరైన కోటాలో కృష్ణా జలాలు అందడం లేదన్న అసంతృప్తి చెన్నై వర్గాల్లో బలంగా ఉంది. కండలేరు రిజర్వాయర్ నుంచి పూండికి చేరాల్సిన నీటి పరిమాణంలో ఏర్పడుతున్న సాంకేతిక, క్షేత్రస్థాయి అడ్డంకులు, కాల్వల నిర్వహణ, బకాయిలు వంటి సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ ఉన్నత స్థాయి సమావేశం వేదిక కానుంది. తమిళనాడు ప్రజల తాగునీటి అవసరాలకు సంబంధించిన ఈ సున్నితమైన అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని సీఎం విజయ్ ఏపీ ప్రభుత్వాన్ని కోరనుండగా.. పొరుగు రాష్ట్రాలతో సత్సంబంధాలు కాంక్షించే చంద్రబాబు సైతం దీనిపై సానుకూల రోడ్‌మ్యాప్‌ను ప్రతిపాదించే అవకాశముంది. నీటి సమస్యలతో పాటు ఈ భేటీకి అత్యంత బలమైన జాతీయ రాజకీయ ప్రాధాన్యత కూడా ఉంది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ అత్యంత కీలక భాగస్వామిగా ఉన్న వేళ.. ప్రతిపాదిత లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయన్న భయం నెలకొంది. ఈ కీలక అంశంపై దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు విఘాతం కలగకుండా కేంద్రంతో సమన్వయం చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రయత్నాలు సాగిస్తున్నారు. విజయ్-చంద్రబాబుల చర్చల్లో డీలిమిటేషన్ అంశం ప్రధాన ఎజెండాగా మారనుందని, దక్షిణాది రాజకీయ స్వరాన్ని ఢిల్లీ వేదికగా బలంగా వినిపించేందుకు ఒక ఉమ్మడి కార్యాచరణపై అభిప్రాయాలు పంచుకునే వీలుందని భావిస్తున్నారు. ఇద్దరు సూపర్ స్టార్లు విజయ్ ? పవన్ కల్యాణ్ భేటీ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. సినిమా రంగంలో అగ్ర హీరోలుగా వెలుగొంది, ప్రజా సమస్యలపై పార్టీలను స్థాపించి ఎన్నికల సమరంలో విజయం సాధించిన ఈ ఇద్దరు నాయకుల ఆలోచనలు, సిద్ధాంతాలు, దక్షిణాది యువత సాధికారత అంశాలు ఈ చర్చల్లో ప్రస్తావనకు వచ్చే వీలుంది. అటు సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొంటూనే, ఇటు కీలకమైన అంతర్రాష్ట్ర వివాదాలు, జాతీయ రాజకీయ సమీకరణాలపై విస్తృత చర్చలు జరపడం ద్వారా సీఎం విజయ్ అమరావతి పర్యటన సరికొత్త సమీకరణాలకు నాంది పలికేలా కనిపిస్తోంది.

# టార్గెట్ 100 గిగావాట్ పవర్



**న్యూఢిల్లీ :** వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి. 2047 బ్లూ ప్రింట్ రెడీ చేసిన కేంద్రం.. దానికి తగ్గట్లుగా చర్యలు చేపడుతోంది. అభివృద్ధికి విద్యుత్ ముఖ్యం.. అది కూడా భారీగా కావాలి. అందుకు తగినట్లుగా అణువిద్యుత్ పై కేంద్రం ఫోకస్ పెట్టింది. 2047 నాటికి దేశంలో 100 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యాన్ని సాధించడమే లక్ష్యంగా ప్రైవేట్ రంగానికి ద్వారాలు తెరిచినట్లు అణుశక్తి కమిషన్ చైర్మన్ అజిత్ కుమార్ మొహంతి వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రైవేట్ కంపెనీలు 7.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టి, 30 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌లో 9 గిగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉండగా, ప్రభుత్వ సంస్థ ఔఖఅఎఐ 24 రియాక్టర్లను నడుపుతోంది. మరో 17 రియాక్టర్ల నిర్మాణం జరుగుతోంది. అణురంగాన్ని వేగవంతం చేసేందుకు తెచ్చిన శాంతి చట్టంతో ప్రైవేట్ కంపెనీల ప్రవేశానికి మార్గం సుగమమైందని ఐదేళ్లలో ప్రైవేట్ సంస్థలూ రియాక్టర్లను నిర్వహిస్తాయని ంఇఆ తెలిపింది. ఒక మెగావాట్ అణు విద్యుత్ ఉత్పత్తికి 25 కోట్లు ఖర్చవుతుందని, ఉక్కు, సిమెంట్, భారీ పరిశ్రమల అవసరాలకు స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల తయారీని ప్రభుత్వం పరిశీలిస్తోంది. "ప్రభుత్వ రంగ సంస్థ అయిన 'న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్' ప్రస్తుతం 24 రియాక్టర్లను నిర్వహిస్తోంది. ప్రైవేట్ సంస్థలు కూడా అణు విద్యుత్ రంగంలోకి రావాలని భావిస్తున్నాం. అందుకే కొత్తగా శాంతి చట్టాన్ని తీసుకువచ్చాం. రాబోయే ఐదేళ్లలో ఒకటి రెండు ప్రైవేట్ రంగ సంస్థలు రియాక్టర్లను నిర్వహిస్తాయని ఆశిస్తున్నాను. 2047 నాటికి వారి నుంచి సుమారు 30 ఉచి విద్యుత్ ఉత్పత్తి అవుతుందని మేము అంచనా వేస్తున్నాం. 1 ఓచి విద్యుత్ ఉత్పత్తికి సుమారు రూ. 25 కోట్ల ఖర్చు అవుతుంది" అని మొహంతి పేర్కొన్నారు. దేశీయ వనరైన థోరియంను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా భారత్ మూడంచెల అణు కార్యక్రమాన్ని వేగవంతం చేస్తోంది. మొదటి దశలో యురేనియం ఇంధనంగా వాడే రియాక్టర్లను ఉపయోగిస్తారు. ఇవి పనిచేస్తున్నప్పుడు విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంతో పాటు, ప్లూటోనియం-239ను కూడా ఉత్పత్తి చేయగలవు. వాడిన అణు ఇంధనాన్ని పునఃప్రక్రియ చేయడం ద్వారా దీనిని తిరిగి పొందవచ్చని మొహంతి అన్నారు. ఇలా తిరిగి పొందిన ప్లూటోనియంను ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ టెక్నాలజీ ఆధారంగా రెండో దశలో ఉపయోగిస్తారు. ఈ దశ అదనపు విచ్ఛిన్న పదార్థాల ఉత్పత్తికి మద్దతు ఇవ్వడానికి, చివరికి థోరియం వినియోగాన్ని సులభతరం చేయడానికి రూపొందించిందని అన్నారు. "మూడో దశలో థోరియంను అణు ఇంధనంగా ఉపయోగపడే విచ్ఛిన్న పదార్థంగా మార్చాలని భావిస్తున్నారు. థోరియంను ముందుగా తగిన విచ్ఛిన్న పదార్థంగా మార్చకుండా నేరుగా సంప్రదాయ రియాక్టర్ ఇంధనంగా ఉపయోగించలేరు. ఈ సాంకేతిక సవాలును అధిగమించి, దేశీయ వనరులను మరింతగా ఉపయోగించుకునే అణు ఇంధన చక్రానికి అంతిమంగా మద్దతు ఇవ్వడానికే భారత్ మూడు- దశల కార్యక్రమాన్ని రూపొందించింది." అని మొహంతి అన్నారు. మోనజైట్ కలిగిన సముద్రతీర ఇసుకతో ముడిపడిన థోరియం వనరులు భారతదేశంలో గణనీయంగా ఉన్నాయి. "ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌తో సహా తీర రాష్ట్రాల్లో సముద్రతీర ఇసుక ఖనిజ నిక్షేపాలు ఉన్నాయి. వాటి నుంచి మోనజైట్‌ను వెలికితీయవచ్చు. వాటి నుంచి సరైన ప్రక్రియ ద్వారా థోరియంను తిరిగి పొందవచ్చు. ప్రపంచ థోరియం నిల్వల్లో 25 శాతం భారతదేశంలోనే ఉన్నాయి." అని ఆయన తెలిపారు. ఈ క్రమంలో తమిళనాడులోని కల్పక్కంలో స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ విజయవంతంగా క్రిటికాలిటీని సాధించింది. ఇది అందుబాటులోకి వస్తే రష్యా తర్వాత వాణిజ్య ప్రాతిపదికన ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్‌ను నిర్వహిస్తున్న రెండో దేశంగా భారత్ చరిత్ర సృష్టించనుంది.

# కుషాయిగూడ డివిజన్ లో మొత్తం ప్రతిపాదిత నిధులు: 3 కోట్ల 94 లక్షలు





- ప్రజా మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట
- పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, అక్టోబర్ 12 (వార్త ప్రతినిధి) :

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కుషాయిగూడ డివిజన్ లో వివిధ కాలనీల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, ఆర్‌సీసీ పైప్‌లైన్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా పలు కాలనీల్లో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలు, వాటికి కేటాయించిన నిధులు:

1. వైష్ణవి ఎనక్లేవ్ -- 36 లక్షలు
2. ఆదర్శ్ నగర్ -- 20 లక్షలు
3. చక్రిపురం -- 22 లక్షలు
4. లక్ష్మీనరసింహ కాలనీ -- 26 లక్షలు
5. కుషాయిగూడ గ్రామం -- 30 లక్షలు
6. భారత్ నగర్ -- 29.70 లక్షలు
7. ధోబీఘాట్ -- 19.80 లక్షలు
8. హనుమాన్ నగర్ -- 17 లక్షలు
9. శివ సాయి నగర్ -- 42 లక్షలు
10. మారుతి నగర్ -- 25 లక్షలు
11. నాగార్జున నగర్ -- 35 లక్షలు
12. సోనియా గాంధీ నగర్ -- ఆర్‌సీసీ పైప్‌లైన్ పనులకు 25 లక్షలు
13. శ్రీనివాస్ ఎనక్లేవ్ -- 40 లక్షలు
14. ఇందిరా నగర్ -- యూజీడీ పనులకు 27.50 లక్షలు

ఈ అభివృద్ధి పనుల ద్వారా కాలనీల్లో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడటంతో పాటు, స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన జీవన పరిస్థితులు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యల పరిష్కారం, మురుగునీటి పారుదల వ్యవస్థ మెరుగుదల, పైప్‌లైన్ సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరనుంది.

ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, కాలనీల వారీగా అభివృద్ధి పనులు చేపడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎఫ్ఐఆర్ నమోదు అయ్యాకే దహన సంస్కారాలు జరపాలి

జవహర్ నగర్, అక్టోబర్ 12 (వార్తా ప్రతినిధి) :

- మల్కాజిగిరి కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి ను జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటి ప్రజావాణిలో సమర్పించిన వినతిపత్రం.
- చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ అధ్యక్షతన పాల్గొన్న బాగస్వామ్య సంస్థలకు చెందిన ప్రతినిధులు.

జవహర్ నగర్ రాంకి చెత్త డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాల్లో సంభవించే అనారోగ్య మరణాలపై సంభందిత పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎఫ్ఐఆర్ నమోదు అయ్యాకే దహన సంస్కారాలు జరిపేలా ఆయ ప్రాంతాల్లోని స్మశానవాటికలకు ప్రభుత్వ అధికారులు నోటీసులు జారీచేయాలని మల్కాజిగిరి మున్సిపల్ కమీషనర్ కార్యాలయం, ప్రజావాణిలో సమర్పించిన వినతిపత్రంలో జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ డిమాండ్ చేసింది. మల్కాజిగిరి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి కీసరసర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ లోగల రాంకీ డంపింగ్ యార్డును వెంటనే శాస్త్రీయ పద్ధతిలో శాశ్వతంగా మూసివేసి, పర్యావరణ పునరుద్ధరణ, ఉచితంగా పరిశుభ్రమైన మంచినీటి సరఫరా, వైద్య సౌకర్యాలు అందించాలని జేఏసి చైర్మన్, ఐ.ఎఫ్.టి.యు. షేక్ షావలి, జేఏసి కన్వీనర్, సిపిఐ ఉమామహేష్ అధ్యక్షతన జేఏసి కో కన్వీనర్స్ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గడ్డం సదానందం, జేఏసి కోశాధికారి సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పి.శివబాబు, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై మల్లేష్, టియుసిఐ వి.ప్రవీణ్,




పీఓడబ్ల్యూ(విముక్తి) గడిపే సునీత, విఆర్ఆర్ హోమ్స్ సురేందర్, పిఓడబ్ల్యూ జయసుధ, టిజేఎస్ బద్రగామి అంజినేయులు, పికెఎం రాజానర్సింహ్మా తదితరులు డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. వారంరో ఇద్దరు లేదా ముగ్గురు డంపింగ్ యార్డు విష వాయువుల వలనే అర్ధాంతరంగా అకాల మరణాలకు గురౌతున్నారని గుర్తుచేశారు. గ్రేటర్ హైదరాబాద్ చెత్తనంతటిని జవహర్ నగర్ కు తరలించడం ద్వారా సంభందిత ప్రాంతాల ప్రజలు ఆరోగ్య, పర్యావరణ సంక్షోబాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. మితేన్ వాయువుతో గాలి, లిచేట్ ద్రవాలతో భూగర్భ జలాలు కలుషితమై, ఊపిరి సలపని వ్యాదులతో మానసిక, శారీరక భాదలతో సతమత మవుతున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలలో ప్రభుత్వం డంపింగ్ యార్డు సమస్యపై ఎంపి, ఎమ్మెల్యే లతో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశం తర్వాత ప్రభుత్వ అధికారులు తీసుకున్న నిర్ణయాలను, వాటి అమలు ఏ మేరకు



కొనసాగుతున్నాయో? స్పష్టంగా, డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు వ్రాత పూర్వకంగా తెలియజేసి, బహిరంగంగా తెలియజేయాలని కోరారు. గత నెలరోజులుగా కార్మికనగర్, గబ్బిలాలపేట, శాంతినగర్, ఆర్జీకాలనీ, ధమ్మాయిగూడ, ఈస్ట్ నందమూరి నగర్ లాంటి తదితర ప్రాంతాల కాలనీల్లో ఎన్నడు లేనివిధంగా విపరీత దుర్వాసనలు, గ్యాస్ లీకేజీలు, మురికి నీరు పైపులైన్లు ధ్వంసం, మురికినీటి బుడగలు గాలిద్వారా ఇళ్ళల్లోకి ప్రవేశించి తినే ఆహారం, త్రాగే మంచినీరు, బట్టలు, తలుపులు, కిటికీలపై పడి వృద్ధులు, పసిపిల్లలు, మహిళలు ఊపిరితిత్తులు, చర్మ వ్యాదుల సమస్యలతో బాదపడుతున్నారని తెలియజేశారు. యుద్ధ ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నకలకు ముందు, తర్వాత ఇచ్చిన హామీల అమలులో బాగంగా ఒక కిలో చెత్త కూడ జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు తరలించకుండా చూడాలని అన్నారు. లేనియెడల భవిష్యత్ లో ప్రజా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని గుర్తుచేశారు. దానికి నైతిక భాద్యత ప్రభుత్వ అధికారులే వహించాల్సి ఉంటుందని తెలియజేశారు.

# బీరప్పగడ్డ గౌడ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ. 2 కోట్లు మంజూరు చేయించిన పరమేశ్వర్ రెడ్డి

- పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఉప్పల్ గౌడ సంఘం ప్రతినిధులు

ఉప్పల్, అక్టోబర్ 12 ( మన మీ వార్త):

ఉప్పల్ బీరప్పగడ్డ లోని గౌడ శ్మశాన వాటికను రూ.2 కోట్ల నిధులతో అభివృద్ధి చేయనున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ లోని గౌడ కులస్తులు, సంఘం ప్రతినిధులతో కలిసి సోమవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ని కలిశారు. బీరప్పగడ్డ లోని గౌడ శ్మశాన వాటిక అభివృద్ధికి నిధులను కేటాయించాలని కోరారు.వెంటనే కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి రూ.2 కోట్ల నిధులను మంజూరు చేశారు. సకాలంలో టెండర్ ప్రక్రియను సైతం పూర్తి చేసి పనులను కూడా చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో కమిషనర్ కు, పరమేశ్వర్ రెడ్డికి గౌడ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.గతంలో ఇదే శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.48 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. అయినప్పటికీ పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులకు ఈ నిధులు సరిపోయే అవకాశం లేదన్నారు. ఇదే విషయాన్ని ఎంఎంసీ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి మొత్తం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లుగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలోబజారు జగన్నాథ్ గౌడ్ ,వర్కాల మదన్ గౌడ్,బజారు నవీన్ గౌడ్,బింగి జగదీష్ గౌడ్,బుత్కూరి మదన్ గౌడ్,బింగి బుచ్చి గౌడ్,వంశీ గౌడ్,పాల్గొన్నారు.



## శివ్వంపేటలో మూవీ షూటింగ్ సందడి

- పల్లెటూరి వాతావరణంలో పలు సన్నివేశాల చిత్రీకరణ

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (12):



మండల కేంద్రమైన శివ్వంపేటలో సోమవారం మూవీ షూటింగ్ ప్రారంభమైంది. పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిబింబించేలా గ్రామంలోని పలు ప్రాంతాల్లో చిత్రంలోని సన్నివేశాలను చిత్రీకరించారు.ఇందులో భాగంగా హీరో,సైకిల్‌పై వెళ్తున్నట్లు,హీరోయిని రోడ్డుపైన గాజుల షాపులో బ్యాంగిల్స్ కొనుగోలు చేసే సన్నివేశాలతో పాటు గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించే పలు సన్నివేశాలను చిత్రీకరించారు.తక్కువ బడ్జెట్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి స్థానిక పరిసరాలకు అనుగుణంగా షూటింగ్ నిర్వహిస్తున్నారు.

వారం రోజులపాటు శివ్వంపేటలో ఈ మూవీ చిత్రీకరణ కొనసాగనున్నట్లు తెలిసింది.సినిమా షూటింగ్ కోసం చిత్ర బృందం గ్రామానికి రావడంతో స్థానికంగా సందడి నెలకొంది.షూటింగ్‌ను చూసేందుకు గ్రామస్తులు ఆసక్తి చూపడంతో చిత్రీకరణ జరిగే ప్రాంతాల్లో కోలాహల వాతావరణం కనిపించింది. గ్రామీణ నేపథ్యంలో సాగే సన్నివేశాల చిత్రీకరణతో శివ్వంపేటలో సినిమా సందడి నెలకొంది.

## పండుగల పేరుతో రాజకీయ ప్రచారం..

పటాన్ చేరు అక్టోబర్ 12 మీ వార్త ప్రతినిధి :

- ప్రమాదాలకు నిలయంగా మారిన ఫ్లెక్సీ బోర్డులు పట్టించుకోని అధికారులు...
- శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ కు సిపిఎం వినతి పత్రం..



పండుగల పేరుతో రాజకీయ పార్టీలు ఎన్నికల గుర్తులతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులను వెంటనే తొలగించాలని సిపిఎం ఆధ్వర్యంలో శేర్ లింగంపల్లి జోనల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ, బతుకుదెరువు కోసం రోడ్డుమీద తోపుడు బండ్లు పెట్టుకుని వ్యాపారం చేసుకుంటున్న వారిని భయభ్రాంతుల గురి చేస్తూ దౌర్జన్యంగా తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు. రాజకీయ పార్టీల ఫ్లెక్సీ బ్యానర్లు పెడితే ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు.ట్రాఫిక్ జామ్ అవుతుందని తోపుడుబండ్లను పక్కకు నెడుతున్న పోలీస్ అధికారులు,పెద్ద పెద్ద ఫ్లెక్సీలు అవుపడుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు.రాజకీయ పార్టీల నాయకులకు, పలుకుబడి కలిగిన వారికి ఒక న్యాయం,వీధి వ్యాపారం చేసుకునే పేదలకు ఒక న్యాయమా అన్నారు.రోడ్డుపై వెళ్తున్న వాహనదారులకు,ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రధాన రహదారులపై ఫ్లెక్సీలు పెట్టిన పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. వినాయక చవితి పేరుతో 15 రోజులు రోడ్లమీద ప్రజలను ఇబ్బంది గురి చేశారు.ఇప్పుడు బతుకమ్మ పండుగ దసరా దీపావళి పేరుతో పెద్ద ఎత్తున పెక్సీలు పెట్టారు. పేరుకే పండుగలు,పెట్టింది పార్టీ జెండాలు,ఎన్నికల గుర్తులు రాజకీయ నాయకుల ఫోటోలు. వీటిపై మున్సిపల్,పోలీస్ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఫ్లెక్సీ బోర్డులని తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వీరస్వామి,శ్రీనివాస్ రెడ్డి,కొంగరి కృష్ణ పాల్గొన్నారు.

## కాకతీయ నగర్, జేఎస్ఎన్ కాలనీల్లో కొత్త రోడ్లకు త్వరలో నిధుల మంజూరు

- ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

హబ్సిగూడ, అక్టోబర్ 12 ( మన మీ వార్త):



హబ్సిగూడ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్, జేఎస్ఎన్ కాలనీ ఈస్ట్‌లో నెలకొన్న రోడ్ల సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుంది. కాలనీల్లో కొత్త రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఉప్పల్ నియోజకవర్గ



కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.హబ్సిగూడ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్, జేఎస్ఎన్ కాలనీ ఈస్ట్ వాసులు చాలా కాలంగా రోడ్ల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన ఆధ్వర్యంలో ఎంఎంసీ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి కాలనీల్లో కొత్త రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.

వినతిపత్రంపై కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రోడ్ల సమస్యను పరిశీలించి, త్వరలోనే నిధులు మంజూరు చేయడంతో పాటు టెండర్ల ప్రక్రియ ప్రారంభించి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తమ కాలనీల్లో రోడ్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న మందుముల పరమేశ్వర్ రెడ్డి, కంది శ్రవణ్ కుమార్ రెడ్డిలకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల బాబురావుతో పాటు హబ్సిగూడకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 153 అర్జీలు స్వీకరణ

- అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య



శారద అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 153 అర్జీలు స్వీకరించారు.

ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 47, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 42, డీఆర్‌డీఏకు 13 అర్జీలు రాగా వివిధ శాఖల నుండి 51అర్జీలు వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత సమయంలో పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

అర్జీదారులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ ప్రజావాణి అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, డియార్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ వసంత,హౌసింగ్ పిడి విష్ణు వర్ధన్ రెడ్డి, డీఎంఅండ్ హెచ్ ఓ రాజి రెడ్డి కలెక్టరేట్ సూపరిండెంట్ విశ్వప్రసాద్ తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# భరత్ నగర్‌లో ఘనంగా హజ్రత్ పీర్ అబ్దుల్లా షా మిస్రీ షా ఖాద్రీ (రహ్మాతుల్లాహి అలైహి) వారి ఉర్సు షరీఫ్

**– ఉర్సు షరీఫ్ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)**

**ఉప్పల్, అక్టోబర్ 12 ( మన మీ వార్త):**





ఉప్పల్ నియోజకవర్గంలోని భరత్ నగర్‌లో హజ్రత్ పీర్ అబ్దుల్లా షా అల్ మారూఫ్ మిస్రీ షా ఖాద్రీ (రహ్మాతుల్లాహి అలైహి) వారి పవిత్ర ఉర్సు షరీఫ్ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రార్థనలు నిర్వహించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని, సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ సూఫీ మహనీయుల బోధనలు ప్రేమ, మానవత్వం, సేవాభావం, మతసామరస్యానికి ప్రతీకలని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో జీవిస్తూ, పరస్పరం గౌరవించుకోవాలని అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఇర్షాద్ ఖాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హజ్రత్ సయ్యద్ షా హామెద్ హుస్సేన్ షుత్తారీ సాహెబ్ ఖిబ్లా, కరీముల్లా షా షుత్తారీ, నలాం అలీ షుత్తారీ సాహెబ్, సయ్యద్ మొహ్సిన్ షుత్తారీ, యాసీన్ ఖాన్ షుత్తారీ, ఇబ్రహీం ఖాన్ షుత్తారీ, షేక్ ఆసిఫ్, మహమ్మద్ జానీ, సయ్యద్ ఫహీమ్, షేక్ వహీద్, మహమ్మద్ షకీల్ సాహెబ్, మఖ్దూమ్ బాబా, రఫీక్ తదితర ప్రముఖులు, స్థానిక పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు లయన్స్ చేయూత..

**– జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి. కోటలో మెగా వైద్య శిబిరం.**

**మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**






లయన్స్ క్లబ్ ఆఫ్ ఓరుగల్లు,లయన్స్ క్లబ్ వారియర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య మరియు కంటి పరీక్ష శిబిరం సోమవారం జరిగింది. ఖిలా వరంగల్ పడమరకోటలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నందు జోన్ చైర్మన్ లయన్ అంకాల ధర్మరాజుఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు తమ లైన్స్ క్లబ్బు ఉచితంగా చేయూతనందిస్తున్నాయని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సుధాకర్ రెడ్డి కోరారు. అవసరార్థులను ఆదుకునేందుకు లైన్స్ చేస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు.

లైన్స్ క్లబ్ ఆఫ్ ఓరుగల్లు మెంబర్స్ ఊరుకొండ రాజేందర్ , లయన్ జలంధర్ , లయన్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు వారితో పాటు స్థానికులు అంకాల జనార్ధన్, పోషాల నాగరాజు కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

దాదాపు 200 మందికి పైగా ప్రజలు ఆరోగ్య పరీక్షలు కంటి పరీక్షలు చేయించుకున్నారు దాదాపు 10 మందికి కంటి ఆపరేషన్లు అవసరమావుతా యని, ఆప్తల్మిక్ ఆఫీసర్లు పేర్కొన్నారు. 60 మందికి కళ్లద్దాలు అవసరమని పేర్కొన్నారు దీనికి లయన్స్ క్లబ్ వారు అందరికి ఉచితంగా ఆపరేషన్లు, కంటి అద్దాలు ఉచితంగా ఇస్తామని తెలిపినారు.

డిస్ట్రిక్ట్ గవర్నర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ముందు జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్యంగా జీవించాలన్నారు. మాధవ హాస్పిటల్ డాక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ షుగర్, బిపి,ఇతర పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కానిస్టేబుల్ పై దాడి కేసు నిందితుడిని 14 రోజుల రిమాండ్

**– చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్**

**చిట్యాల, అక్టోబర్ 12 (మీ వార్త) :**



విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌పై దాడి చేసి గాయపరిచిన ఘటనలో నిందితుడైన తుముల గణేష్‌ను అరెస్ట్ చేసి సోమవారం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు చిట్యాల సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోచంపల్లి సతీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూకోల్ట్స్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ మారబోయిన మహేష్ పిసి 4486 రాత్రి సమయంలో డ్యూటీలో ఉండగా చిట్యాల సెంటర్‌లో ఘర్షణ జరుగుతోందని 112 ద్వారా సమాచారం అందింది. సమాచారం అందుకున్న కానిస్టేబుల్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఘర్షణను ఆపేందుకు ప్రయత్నించారు.

ఆ సమయంలో తుముల గణేష్ అనే వ్యక్తి కానిస్టేబుల్‌తో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా విధులకు ఆటంకం కలిగిస్తూ దాడికి పాల్పడ్డారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన తూముల గణేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని సోమవారం న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన రెండవ అదనపు జ్యుడీషియల్ జడ్జి దిలీప్ నాయక్ నిందితుడికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు నిందితుడిని పరకాల సబ్-జైలుకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై పోచంపల్లి సతీష్ మాట్లాడుతూ ప్రజారక్షణ శాంతిభద్రతల పరిరక్షణ కోసం పనిచేసే పోలీస్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించినా లేదా వారిపై దాడులకు తెగబడినా చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై అమర్యాదగా ప్రవర్తించే వారిని చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎస్సై స్పష్టం చేశారు.

# ఉప్పల్ పోచమ్మ ఆలయంలో మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

**ఉప్పల్, అక్టోబర్ 12 ( మన మీ వార్త):**



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉప్పల్‌లోని శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తన సతీమణితో కలిసి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పరమేశ్వర్ రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకుని భక్తితో పూజలు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుఖశాంతులతో జీవించాలని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఉప్పల్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

దసరా నవరాత్రుల నేపథ్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుంటున్నారు. పండుగ వాతావరణంలో భక్తులు తమ కుటుంబాల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఈగ ఆంజనేయులు, లింగంపల్లి రామకృష్ణ, గౌరిగ ఇలయ్య, పోగుల నర్సింహ రెడ్డి, భాస్కర్, షాగా శేఖర్, మహేష్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, రాఘవేందర్, హనుమంత్, అలుగుల అనిల్, మంద సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్యార్మీ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్





**వెంకట్ రెడ్డి నగర్, అక్టోబర్ 12 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గం వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నవరంగ్ గుడ్ మైనారిటీ సోదరులు ఘనంగా నిర్వహించిన గ్యార్మీ ఉత్సవాల్లో యువనాయకుడు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ పవిత్ర వేడుకలో పాల్గొని మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి, అందరికీ గ్యార్మీ శుభాకాంక్షలు తెలిపారు. సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా నిలిచే ఇలాంటి వేడుకలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరియు మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిలుకానగర్ ముస్లిం మైనారిటీ గ్రేవ్‌యార్డ్‌లో సీవరేజ్ పైప్‌లైన్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలి







**– ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**

**చిలుకానగర్, అక్టోబర్ 12 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకానగర్ డివిజన్ పరిధిలో ఉన్న ముస్లిం మైనారిటీ గ్రేవ్‌యార్డ్‌లో దెబ్బతిన్న సీవరేజ్ పైప్‌లైన్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అధికారులను కోరారు. ఈ మేరకు కబరస్థాన్ కమిటీ అధ్యక్షుడు అబ్బు భాయ్, కమిటీ సభ్యులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో ఎస్సీ రమేష్ బాబు, వాటర్ వర్క్స్ జీఎం సంతోష్‌లకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ, గ్రేవ్‌యార్డ్‌లో సీవరేజ్ పైప్‌లైన్ దెబ్బతినడంతో మురుగునీరు బయటకు ప్రవహించి ప్రాంగణమంతా బురదమయంగా మారిందని తెలిపారు. దీంతో సమాధులు తవ్వడం, మృతదేహాలను ఖననం చేయడం కూడా తీవ్ర ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం మైనారిటీలు ఎదుర్కొంటున్న ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సీవరేజ్ పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

దీనిపై ఎస్సీ రమేష్ బాబు, వాటర్ వర్క్స్ జీఎం సంతోష్ సానుకూలంగా స్పందించారు. మరమ్మతులకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, వాటర్ వర్క్స్ జీఎం సంతోష్ సంబంధిత మేనేజర్ కిష్టయ్యను వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితిని పరిశీలించి, అవసరమైన పైప్‌లైన్ మరమ్మతులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, జల్లి మోహన్, మాస శేఖర్, మైనారిటీ కమిటీ సభ్యులు అల్తాఫ్, హనీఫ్, షఫీ, బిల్డర్ హనీఫ్, మహమ్మద్, ఫరీద్, బాబా, నజీర్, ఇర్ఫాన్, సద్దాం, అలీ, జలీల్, అబ్దుల్, తాహిర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దోనగుట్ట సంతోష లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో వైభవంగా ప్రత్యేక పూజలు, హోమం, కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి కొండా సురేఖ

**మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**

వరంగల్‌లోని న్యూ శాయంపేట ప్రాంతంలో ఉన్న శ్రీ దోనగుట్ట సంతోష లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమం, స్వామివారి కల్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు.



ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ స్వామివారికి విశేష పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ పవిత్ర వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ గారు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థించారు. శ్రీ సంతోష లక్ష్మీ నరసింహ స్వామివారి దివ్య కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.



ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి దైవిక వేడుకలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్ర మహోత్సవములు రెండవ రోజుకు చేరుకున్నాయి.

మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :



ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన తదుపరి అర్చకులు అమ్మవారిని అన్నపూర్ణేశ్వరిగా అలంకరించారు. అ రోజు ఉదయం అమ్మవారికి బ్రహ్మచారిణి, సాయంకాలం దేవజా దుర్గా క్రమాలలో పూజారాధనలు జరిపారు.



ఉదయం మకర వాహన సేవ, సాయంకాలం చంద్రప్రభ వాహన సేవ పై ఊరేగించారు. నవదుర్గా క్రమంలోని బ్రహ్మాచారిణి దుర్గా క్రమంలో ఆరాధింపబడిన అమ్మవారు సాధకుల దృష్టిని శరీరంలోని స్వాధిష్టాన చక్రంమీద కేంద్రీకరింపజేసి సాధకుడిని విష్ణుమూర్తి యొక్క అనుగ్రహానికి పాత్రులను చేసి అధికారం, జ్ఞానం రెండింటినీ ప్రసాదిస్తుంది. దేవజా దుర్గా ఈమె సమస్త దేవతా కోవనంభూత, సాధకుడిని బాధిస్తున్న అసురీ శక్తులను దునిమి పారేస్తుందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.



మకర వాహనం మీద అమ్మవారిని గంగాభవానిగాను, చంద్రప్రభ వాహనం మీద అమ్మవారిని రాజరాజేశ్వరిగాను అలంకరించారు. మకర వాహనం మీద గంగాభవానిగా అమ్మవారిని దర్శించడం వల్ల జలగండాలు దూరమవుతాయి, చంద్రప్రభ వాహనం మీద రాజరాజేశ్వరిగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల సాధకుడు చంచలత్వాన్ని వీడి మనస్సు స్థిరమై సాధనలో నిమగ్నమవుతాడు. మూడవ రోజు మంత్ర దీక్షకు సంకేతంగా అమ్మవారిని గాయత్రిగా అలంకరిస్తే ఆ మంత్ర దీక్షకు ముందు రెండవ రోజు సాధకుడి తల్లితో సహ భోజనం పెడతారు, దానికి సంకేతంగా రెండవ రోజు అన్నపూర్ణేశ్వరిగా అమ్మవారిని అలంకరించడంలోని నేపథ్యం. ఈ అన్నపూర్ణేశ్వరి అలంకారంలో వున్న అమ్మవారిని దర్శించడం వల్ల ఆకలి బాధలు దరిచేరవు. భక్తులకు మృష్టాన్నప్రాప్తి కలిగి అధిక కాలం సాధన కొరకు వెచ్చించే బుద్ధి ఏర్పడుతుంది. అనంతరం నారీమణులు దేవాలయ మహామండపంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.

ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా సూర్యకుటీర్ అధినేతలు తంగళ్ళపల్లి తిరుమలాదేవి సంపత్ కుమార్, హర్షవర్ధన్-డా॥ మానస దంపతులు, కుమారి వైష్ణవి, బైరి రవికృష్ణగౌడ్ - సరోజన, హరికృష్ణ-హరిత దంపతులు, ఊడుగుల సాయికిరణ్-డా॥ హర్షిత దంపతులు, గీతాభవన్, రాఘవేంద్ర టిఫిన్స్ హటరీటల్స్ అధినేతలు బాలచంద్రహోళ్ళ- రేణుక దంపతులు, చంద్రశేఖర శెట్టి- జ్యోతి దంపతులు, శ్రీ కొప్పు నాగరాజశెట్టి - ప్రభావతి దంపతులు, శ్రీ అన్నపశెట్టి- హేమ దంపతులు, శ్రీ సందీప్ దీవెశెట్టి- సవ్రమత దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు.

సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్ణాటక సంగీతం మరియు కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి.
రామల సునీత కార్యనిర్వహణాధికారి,

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చిట్యాల, అక్టోబర్12 (మీ వార్త) :



మండల పరిధిలోని గిద్దెముత్తారం గ్రామానికి చెందిన పంగ శ్రీనివాస్ (48) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గిద్దెముత్తారం గ్రామానికి చెందిన పంగ భాగ్య ఆమె భర్త శ్రీనివాస్ తమ పిల్లల చదువుల నిమిత్తం భూపాలపల్లిలో నివాసముంటూ కూలీ పనులు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తేది 11-10-2026 రోజున స్వగ్రామమైన గిద్దెముత్తారంలోని తమ ఇంటి వద్దకు వచ్చిన గ్యాస్ సిలిండర్ తెచ్చుకునేందుకు శ్రీనివాస్ తన మోటార్ సైకిల్ ఏపి 29 బీడీ 3973 పై సాయంత్రం 6 : 30 గంటలకు బయలుదేరారు. రాత్రి 8 గంటల ప్రాంతంలో గిద్దెముత్తారం తండా అవతల గల ఇప్ప చెట్టు వద్దకు చేరుకోగానే ఎదురుగా వచ్చిన ఒక పెద్ద వాహనం లైట్ల వెలుగు కళ్ళపై పడటంతో ఒక్కసారిగా బ్రేక్ వేశారు. దీంతో బండి స్కిడ్ అయి కింద పడిపోవడంతో శ్రీనివాస్‌కు తల భాగంలో తీవ్ర గాయాలయ్యాయి.

సమాచారం అందుకున్న బంధువులు వెంటనే ఆయనను భూపాలపల్లిలోని 100 పడకల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తేది 12-10-2026 తెల్లవారు జామున 12:30 గంటల ప్రాంతంలో శ్రీనివాస్ మృతి చెందారు. ?మృతుడి భార్య పంగ భాగ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ వెల్లడించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు తెలిపారు.

## మాతృ యజ్ఞం చివరి రోజు కార్యక్రమంలో పాల్గొన్న

- పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ

పరకాల ప్రతినిధి మన మీ వార్త :



పరకాల పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్ర ఫర్టిలైజర్ యజమానులు గందె రవి గారి తల్లి గారైన కీ,,శే,,గందె జగత్ లక్ష్మి ఇటీవల మరణించగా ఈరోజు చివరి రోజు సపిండి కరణం,మహా ఆశీర్వచనం కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుమారులకు శాలువలు అందించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకు రాజు, బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు

# మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠకు కౌన్సిల్ తీర్మానం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి కృషి మరువలేనిది
- కుమ్మర వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి
- వనపర్తి జిల్లా కుమ్మర సంఘం నాయకులు

వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 మీ వార్త :





**వనపర్తి జిల్లా న్యూస్ :** వనపర్తి పట్టణంలో ఆతుకూరి మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠకు సంబంధించి మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేయించడంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చూపిన చొరవ అభినందనీయమని వనపర్తి జిల్లా కుమ్మర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కుమ్మరుల ప్రధాన డిమాండ్ల పరిష్కారానికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు నడికుడి జయంతిరావు, ప్రధాన కార్యదర్శి దయానంద్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం పిలుపు మేరకు వనపర్తి జిల్లా మాతృ సంఘం అధ్యక్షుడు సూగురు రాములు ఆధ్వర్యంలో సంఘం నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.కుమ్మరుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలి.

వనపర్తి జిల్లాలో తరతరాలుగా కుమ్మరి వృత్తిపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని, అయితే వృత్తికి ప్రధాన ఆధారమైన మట్టి లభ్యత రోజురోజుకూ కష్టతరంగా మారుతోందని సంఘం నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కుమ్మరుల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.మట్టి లభించే కుంటలు, చెరువులను గుర్తించి కుమ్మరులకు ఉచితంగా మట్టి అందుబాటులోకి తీసుకురావాలని, మట్టిని గ్రామాలకు, పని ప్రదేశాలకు తరలించేందుకు ఉచిత రవాణా సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కుమ్మరుల కులవృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక క్లస్టర్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని కోరారు.

**మట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ఎమ్మెల్యే మేఘారెడ్డి...**

కుమ్మర సంఘం నాయకుల వినతిపై ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సానుకూలంగా స్పందించారు. వనపర్తి పట్టణంతో పాటు మండల పరిధిలో మట్టి లభించే కుంటలు, చెరువులను గుర్తించి, కుమ్మరులకు అవసరమైన మట్టి ఉచితంగా అందేలా సంబంధిత అధికారుల ద్వారా తగిన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కుమ్మర వృత్తిదారుల సమస్యలను కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకెళ్లి మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠకు సంబంధించి తీర్మానం చేయించడంతో పాటు, వారి జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే చొరవ చూపడం పట్ల సంఘం నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. కుమ్మరుల సమస్యల పరిష్కారానికి ఇదే విధంగా సహకారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షుడు సూగురు రాములు, ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరశురాముడు, గౌరవ సలహాదారులు ఫైర్ ఇంజన్ నరసింహ, బుద్ధారం నరసింహ, యువజన విభాగం అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి సూర్యవంశం రాముడు, జిల్లా కోశాధికారి సూర్యవంశం శ్రీనివాసులు, రాజకీయ విభాగం అధ్యక్షుడు రఘువర్ధన్, రవికుమార్‌తో పాటు 15 మండలాల అధ్యక్షులు, యువజన నాయకులు, కులబాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ విఫలం

- ఎండిపోయిన వరి తో చండి సబ్‌స్టేషన్ ఎదుట ఎమ్మెల్యే సునీతారెడ్డి ధర్నా

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (12):



కౌలు రైతులకు,రైతు కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించడంలో పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే సునీతారెడ్డి విమర్శించారు.విద్యుత్ సరఫరాలో నాణ్యత లోపించడంతో బోర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ కాలిపోతున్నాయని, విద్యుత్ సమస్యల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం తూప్రాన్-- నర్సాపూర్ జాతీయ రహదారిపై చండి విద్యుత్ ఉపకేంద్రం ఎదుట ఎండిపోయిన వరి పంటలతో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాలో భాగంగా సబ్‌స్టేషన్‌లో వ్యవసాయ విద్యుత్ సరఫరాకు సంబంధించిన లాగ్‌బుక్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రైతులకు ప్రస్తుతం తీవ్ర కష్టకాలం నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, రైతులకు రోజుకు 12 గంటల విద్యుత్ అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రశాంతంగా వ్యవసాయం చేసుకున్న రైతులు,ప్రస్తుతం విద్యుత్ సమస్యలతో నిద్రలేని రాత్రులు గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా కాకపోవడంతో బోర్ల ద్వారా పంటలకు నీరు అందించలేకపోతున్నారని ఆమె పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో పొలాలకు నీరు పెట్టలేక వరి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చే దశలో ఉన్న పంటలు కళ్లముందే ఎండిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. సాగు కోసం ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టిన రైతులు, విద్యుత్ సమస్యల కారణంగా పంటలు దెబ్బతింటే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఒకవైపు పెట్టుబడుల భారం, మరోవైపు విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేయడంతో పాటు, లోవోల్టేజీ సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా సరైన పరిష్కారం లభించడం లేదని ఆమ్మా ఆరోపించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నివారించాలని,లోవోల్టేజీ కారణంగా బోర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ కాలిపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఎండిపోతున్న వరి పంటలను కాపాడేందుకు విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణగౌడ్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్,సీనియర్ నాయకులు గోపి, సర్పంచులు ప్రవీణ్‌గౌడ్, వెంకటేశ్వర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రీవిన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :



ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్‌అధికారులను ఆదేశించారు.
సోమవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ పురుషోత్తం, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్, డి.ఆర్.ఓ నాగలక్ష్మి లతోకలిసి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న ప్రజల యొక్క దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఈ రోజు వచ్చిన దరఖాస్తులలో మహబూబాబాద్ లోని గుమ్మడూరు ప్రాంతానికి చెందిన అవారి నిర్మల సర్వే నెంబర్.36/ూ లో గల ఒక ఎకరం 19 గుంటల భూమి నిషేధిత జాబితా నుండి పట్టా భూమి మార్చి పట్టా ఇప్పించగలరని కోరారు.

కురవి మండలం బలపాల గ్రామానికి చెందిన దేసంగి మహాలక్ష్మి తాను గత 20 సంవత్సరాలుగా రేకుల ఇంట్లో నివాసిస్తున్నానని, ఇంతవరకు సరైన నివాస గృహం లేదని ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని కోరారు.

కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన పురుషోత్తం రెడ్డి గ్రామ పంచాయతీ వారు గ్రామ రోడ్డు విస్తరణ లో భాగంగా తన ఇంటి ప్రహరీ గోడకు 3 ఫీట్ల రోడ్డు వెడల్పు కోసం నోటీసులు ఇచ్చి అక్రమంగా 12 ఫీట్ల వరకు తన స్థలశీలోకి వచ్చి దౌర్జన్యంగా రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నారని తన సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.
ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి జిల్లా కేంద్రంలో( 119 ), డివిజనల్ కేంద్రంలో(03) మండలాలలో(81) మొత్తంగా (203) దరఖాస్తులను పరిష్కారినికై సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూధనరాజు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి రవిరాథోడ్, జిల్లా న్యాయ సలహా పశుసంవర్ధక శాఖ అధికారి కిరణ్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీరాం, ఇంచార్జ్ డి.ఈ.ఓ మందుల శ్రీరాములు, జిల్లా పంచాయతీ అధికారి రేవంత్, సివిల్ సప్లై అధికారి రమేష్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పలు విభాగాల సూపరింటెండెంట్ లు, భూభారతి జిల్లా కో ఆర్డినేటర్ సురేష్, ఈ.డి.ఎం యుగేందర్, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామమిషన్ వాత్సల్య కింద బాలికల ప్రభుత్వ శిశు గృహంలో 6 పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

జనగామలోని బాలికల ప్రభుత్వ శిశు గృహంలో మిషన్ వాత్సల్య పథకం కింద అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఆరు పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భర్తీ చేయనున్న పోస్టుల వివరాలు: కౌన్సిలర్ -- 1, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ -- 1, స్టోర్ కీపర్ కమ్ అకౌంటెంట్ -- 1, పారామెడికల్ సిబ్బంది -- 1, అటెండర్ -- 1, సేవిక -- 1 పోస్టు చొప్పున మొత్తం ఆరు పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. వయోపరిమితి: 01.10.2026 నాటికి అభ్యర్థుల వయసు 21 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వయోపరిమితి సడలింపు ఉంటుందన్నారు. కేర్ లీవర్స్, అనాథలు, ఒంటరి మహిళలు, నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఇతర బలహీన వర్గాలకు అదనంగా ఐదు మార్కులు కేటాయిస్తారన్నారు. ఎంపిక విధానం: అభ్యర్థులకు 17.10.2026, శనివారం ఉదయం 10.00 గంటలకు నెగెటివ్ మార్కింగ్‌తో కూడిన రాత పరీక్ష నిర్వహిస్తారన్నారు. అదే రోజు మౌఖిక పరీక్ష నిర్వహించి, ఫలితాలు ప్రకటిస్తారన్నారు. ఎంపికైన వారికి మరుసటి రోజు నియామక ఉత్తర్వులు జారీ చేస్తారన్నారు. అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.
దరఖాస్తుల స్వీకరణ: నిర్ణీత నమూనాలో పూర్తి చేసిన దరఖాస్తులను 13.10.2026 నుంచి 15.10.2026 సాయంత్రం 5.00 గంటల వరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని ఇన్‌వార్డ్ విభాగంలో సమర్పించాలన్నారు. హాల్ టికెట్లను కౌంటర్ వద్దనే అందజేస్తారన్నారు. ప్రస్తుతం శిశు గృహంలో పనిచేస్తున్న వారు కూడా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

పోస్టులకు సంబంధించిన విద్యార్హతలు, పరీక్షల సిలబస్, దరఖాస్తు నమూనా, ఇతర నిబంధనల పూర్తి వివరాలను జనగామ జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://jangaon.telangana.gov.in లో (లేదా) కలెక్టరేట్ నోటీసు బోర్డులో పరిశీలించవచ్చని వెల్లడించారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుపై బీజేపీ నాయకులకు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు దిశానిర్దేశం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి సమష్టిగా కృషి చేయాలి

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**

హనంకొండ జిల్లా పరకాల వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు.

ఈ రోజు పరకాలలోని బీజేపీ పట్టణ కార్యాలయంలో ఎం ఎల్ సిఎన్నికల పరకాల మండల కన్వీనర్ ఆకుల శ్రీధర్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి



పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

పట్టణంలోని ప్రతి వార్డు, ప్రతి బూత్ పరిధిలో నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

పార్టీ నాయకులు, వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ అధ్యక్షులు సమన్వయంతో పనిచేస్తూ ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో పట్టభద్రుల ఓటరు నమోదు విధానం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఓటర్లను చైతన్యపరిచే కార్యాచరణ, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా కృషి చేస్తూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి సమష్టిగా పనిచేయాలని సమావేశంలో నాయకులు, కార్యకర్తలు సంకల్పించారు.

ఈ యొక్క కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్పీ జయంతి లాల్, దేవునూర్ మేఘనాథ్, జిల్లా కోశాధికారి ఎర్రం రామన్న, పట్టణ ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు వేముల సధారాణి, ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి ఉడుత చిరంజీవి, బిజెపి నాయకులు మార్త రాజా భద్రయ్య, బాసాని సోమరాజు, ఆకుల రాంబాబు, గునిగంటి రఘుపతి, పైండ్ల రంజిత్, వినిశెట్టి శారద, బీరం రాజిరెడ్డి, దంచనాదుల కిరణ్, ముత్యాల దేవేందర్, కాగితపు చంద్రమోహన్, బి జె వై ఎం జిల్లా నాయకులు కక్కు రాజు, రంతు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సుధా భరతమాత సేవలో..ఆకుల లావణ్య శ్రీధర్ బిజెపి పరకాల మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్.

# జిల్లా రవాణా శాఖ కార్యాలయ శాశ్వత భవనానికి స్థల పరిశీలన

- చింతగట్టు క్యాంపులో ఎస్సారెస్పీ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**

హనుమకొండ జిల్లా రవాణా శాఖ కార్యాలయ శాశ్వత భవనానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సోమవారం స్థల పరిశీలన చేశారు.

రవాణా, విద్యుత్, ఎస్సారెస్పీ శాఖల అధికారులతో కలిసి చింతగట్టు క్యాంపులో ఎస్సారెస్పీ భూములను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ప్రస్తుతం అక్కడ కొనసాగుతున్న రవాణా శాఖ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.

చింతగట్టు క్యాంపులో విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన ఉన్న ఎస్సారెస్పీ భూములను జిల్లా కలెక్టర్ పరిశీలించి జిల్లా రవాణా శాఖ కార్యాలయం శాశ్వత భవనం ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించారు.

ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఏర్పాటుతో పాటు ఆధునిక డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించి, కేటాయించే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలన చేశారు.

రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటుకు ఏడు ఎకరాల భూమి అవసరమని రవాణా శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.





చింతగట్టు క్యాంపులోని ప్రత్యామ్నాయ స్థలాన్ని మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి, అందుబాటులో ఉన్న భూమి విస్తీర్ణం, అనుకూలత వంటి అంశాలపై నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సురేష్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి జనార్దన్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఈ ఈ మంగీలాల్,డీఈ రవి, హసన్ పర్తి తహసీల్దార్ కిరణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హసన్ పర్తిలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కు కావాల్సిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పరిశీలించారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు హసన్ పర్తి పోలీస్ క్వార్టర్స్ వద్ద ఉన్న స్థలాన్ని పరిశీలించి 33/11 కేవీ సబ్‌స్టేషన్ ప్రతిపాదనల గురించి అధికారులతో కలెక్టర్ చర్చించారు.

క్వార్టర్స్ ప్రాంతం ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న నేపథ్యంలో సంబంధిత స్థలాన్ని సర్వే చేసి వివరాల నివేదికను అందజేయాలని స్థానిక తహసీల్దార్ కిరణ్ కుమార్ ను కలెక్టర్ ఆదేశించారు.

అదేవిధంగా, చింతగట్టు క్యాంపు సమీపంలో ప్రస్తుతం ఉన్న సబ్‌స్టేషన్‌కు అవసరమైన అదనపు భూమిని గుర్తించి, సంబంధిత ప్రతిపాదనలను పంపించాలని సూచించారు.

ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డీఈ మల్లికార్జున్, ఏడీఈ అశోక్, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శివనగర్ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ సందర్భంగా గాజుల పంపిణీకి లలితా అమ్మవారి సన్నిధిలో

**మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**

- ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.
- యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః

శివనగర్ శ్రీ లలితా అమ్మవారికి ప్రత్యేక పూజలు -- ఆడబిడ్డలకు గాజులు, పసుపు, కుంకుమ పంపిణీకి శ్రీకారం.

-ఆడబిడ్డ రక్షే మనకు సుభిక్షం..

-భేటీ బచావో భేటీ పడవో అంటూ ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపును పాటిస్తున్న...బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం శివనగర్ లలితా అమ్మవారి దేవాలయంలో ఈరోజు ఒక ఆధ్యాత్మిక, మంగళకరమైన కార్యక్రమం నిర్వహించబడింది.

శివనగర్ పరిధిలోని ఆడబిడ్డలకు గాజులు, పసుపు, కుంకుమలను పంపిణీ చేసే పవిత్ర కార్యక్రమానికి బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ శ్రీకారం చుట్టారు.

ఈ గాజుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు దేవాలయంలోని అమ్మవారి సన్నిధిలో గాజులకు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ.. శివనగర్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని తాము అమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు.

"ఆడబిడ్డ రక్షే మనకు సుభిక్షం" అనే నినాదంతో, మహిళల సౌభాగ్యాన్ని, సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.

-దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళల అభ్యున్నతి కోసం మహిళల సౌభాగ్యం కోసం నిరంతరం పాటుపడుతున్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో జరిగిన యుద్ధాన్ని నడిపిన ముగ్గురు మహిళా శక్తి మనులు నావికాదళంలో కావచ్చు అంతరిక్షంలో కావచ్చు అన్ని రంగాల్లోనూ మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అందుకు దోహదపడుతున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి మహిళలు జేజేలు పలుకుతున్నారు. అంతేకాదు చట్టసభల్లోనూ మహిళల ప్రాతినిధ్యం ఉండాలని మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకొచ్చిన ఘనత దేశ ప్రధాని





నరేంద్ర మోడీ గారిది బిజెపి ప్రభుత్వానిది అంతేకాదు., మన వరంగల్ మహిళా ఆడబిడ్డలు సైతం అన్ని రంగాలలో ముందుండాలని ముఖ్యంగా సౌభాగ్యవతులుగా వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఏడాది బతుకమ్మ పండుగ సందర్భంగా అమ్మవారి కృపాకు పాత్రులు అయి అందరికీ మంచి జరగాలని పసుపు, కుంకుమలు గాజులను పంపిణీ కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మార్తా ఉషారాణి, తాళ్లపల్లి శ్రీనివాస్, బోడకుంట్ల శివశంకర్, పోశాల సతీష్, బొజ్జ రంజిత్, ముత్తినేని రవి, శెట్టి రమేష్, తౌటం శ్రవణ్, మండల నాయకురాలు దేవక్క, సాగరిక, కల్పన, మమత మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## హనుమకొండ నెలాఖరులోగా పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

- భూముల రీసర్వేను మరింత వేగవంతం చేయండి
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యలు, భూ రీసర్వే అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి తో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లు, భూములు కొలతలు శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మండలాల వారీగా భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యలు, భూ రీసర్వే అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి తో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లు, భూములు కొలతలు శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇప్పటి వరకూ పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులు, భూముల రీ సర్వే వివరాలను తహసీల్దార్లు, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. భూభారతి దరఖాస్తులు పెండింగ్ లో ఉండొద్దన్నారు. అదేవిధగా భూముల రీసర్వే ను మరింత వేగవంతం చేయాలని భూములు కొలతలు శాఖ అధికారులను ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యం మేరకు అందుబాటులో ఉన్న రోవర్లతో సర్వే ను గ్రామాలలో పూర్తి చేసేవిధంగా సర్వేయర్లు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డీఎస్. వెంకన్న, భూములు కొలతలు శాఖ ఏడీ నూర్ సింగ్, తహసీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.



## ములుగు జిల్లా మంత్రి సీతక్క విజ్ఞప్తికి స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం

- ములుగులో విద్యుత్ లైన్ల మార్పు, విస్తరణకు రూ.3 కోట్లు మంజూరు
- సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**



ములుగు నియోజకవర్గంలో ఇళ్ల మీదుగా వెళ్తున్న విద్యుత్ లైన్ల మార్పు, విస్తరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క విజ్ఞప్తి మేరకు ఇంధన శాఖ ఈ నెల 8న ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 32 జారీ చేసింది.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

ENERGY (POWER.I) DEPARTMENT

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

NAVEEN MITTAL
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

//FORWARDED :: BY ORDER//
SECTION OFFICER

నివాస గృహాల మీదుగా విద్యుత్ లైన్లు వెళ్లడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, భద్రతాపరమైన సమస్యలను మంత్రి సీతక్క ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రమాదాల ముప్పును తగ్గించేందుకు విద్యుత్ లైన్లను మార్చాలని, ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.

మంత్రి సీతక్క విజ్ఞప్తికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం రూ.3 కోట్ల అంచనా వ్యయంతో విద్యుత్ లైన్ల మార్పు, విస్తరణ పనులకు ఆమోదం తెలిపింది.

ఆర్థిక శాఖ సమ్మతితో జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం పనుల అమలుకు అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

మంత్రి సీతక్క చొరవతో మంజూరైన ఈ నిధులతో విద్యుత్ లైన్ల మార్పు పనులు చేపట్టనున్నారు. పనులు పూర్తయితే ఇళ్ల మీదుగా వెళ్తున్న విద్యుత్ లైన్లతో ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గి, ప్రజలకు భద్రత పెరగనుంది.

దీర్ఘకాలంగా ఉన్న సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి సీతక్కకు ములుగు నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ కి పాలాభిషేకం

**చిట్యాల అక్టోబర్ 12 (మీవార్త ) :**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆవిర్భావం ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా, చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సోమవారం రోజున తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ గారు చేసిన పోరాటం చిరస్మరణీయమని, జిల్లాల పునర్వ్యవస్థీకరణ ద్వారా పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేశారని పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా ఏర్పాటుతో స్థానిక ప్రజలకు పరిపాలనా సౌకర్యాలు మెరుగుపడ్డాయని, జిల్లా అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, యువజన అధ్యక్షులు తౌటం నవీన్, సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, చిలుముల రమణాచారి, దామెర రాజు, క్యాతం రమేష్, సిరిపురం నర్సింగరావు, మేడిపల్లి శ్రీనివాస్, వేముల హరీష్, పుల్ల సతీష్, చెర్ల చందు, కాట్రవుల కుమార్, రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా -మల్లేశ్వర కల్యాణోత్సవానికి ఏమైంది

- ఎన్ ఎస్ ఆర్ గ్రూప్ చైర్మన్ సంపత్ రావు కు ఆహ్వానం...

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**



భూపాలపల్లి జయశంకర్ జిల్లా గోరి కొత్తపల్లి మండల కేంద్రంలోని నవదుర్గ మాత ఆలయం లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈ నెల 15న జరిగే శ్రీ దుర్గా - మల్లేశ్వర కళ్యాణోత్సవంలో అతిథిగా పాల్గొనాలని ఎన్.ఎస్.ఆర్ గ్రూప్ చైర్మన్ సంపత్ రావు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించిన నవదుర్గ ఆలయ చైర్మన్ సూదనబోయిన. ఓంప్రకాష్..

ఈకార్యక్రమం లో నవదుర్గ ఆలయ కార్యదర్శి వంచనగిరి.వీరేశం భక్తకమిటీ సభ్యులు బాష్పెల్లి.అశోక్ కలిసి ఆహ్వానించారు...

## జవహర్ నగర్ లో ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

- కాప్రా తహసీల్దార్ మతిన్ ఆదేశాలతో చర్యలు

**జవహర్ నగర్, అక్టోబర్ 12: (వార్త ప్రతినిధి) :**



కాప్రా మండల పరిధిలోని జవహర్ నగర్ లో ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను రెవెన్యూ అధికారులు సోమవారం కూల్చివేశారు. కాప్రా తహసీల్దార్ మతిన్ ఆదేశాల మేరకు గిర్దావర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది జేసీబీల సాయంతో



సంతోష్ నగర్, చెన్నాపూర్, రాజీవ్ గాంధీ నగర్, కెసిఆర్ నగర్ ప్రాంతాల్లో వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ మతిన్ మాట్లాడుతూ.. జవహర్ నగర్ లోని సర్కారు భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి అమాయక పేదలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులపై ప్రత్యేక నిఘా పెట్టామని, వారిపై త్వరలో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణే తమ లక్ష్యమని అన్నారు.ఈ కూల్చివేత కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జీజీహెచ్ లో 750 బెడ్ లకు బడ్జెట్ పెంచి కార్మికులపై పనిభారం తగ్గించాలి

(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 12, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-




ప్రభుత్వం, వైద్యశాఖ నిర్ణయించిన ప్రకారం వెంటనే నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 750 పడకలకు బడ్జెట్ ను పెంచి, సిబ్బంది పై పని భారం తగ్గించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓ మయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ లు డిమాండ్ చేశారు. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ప్రతిరోజు అవుట్ పేషెంట్ 2500, ఐ పి 200 పైగా పెరగడం, ఎం సి హెచ్ బిల్డింగ్ లో పని వల్ల సిబ్బందిపై కార్మికులపై పని ఒత్తిడి పెరిగి, అనారోగ్యానికి గురి కావడం పట్ల జిజిహెచ్ ముందు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( ఎఐటియుసి) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించి సూపరిండెంట్ డాక్టర్.రాములు కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓ మయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ మాట్లాడుతూ ...కార్మికుల వేతనాల టెండర్ కాలపరిమితి ముగిసి సంవత్సరం పూర్తి అయినందున ప్రభుత్వం హామీ ఇచ్చిన కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జాతీయ-పండగ-ఆర్జిత సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి డి.భాగ్యలక్ష్మి, నాయకులు స్వరూప, భారతి,కవిత,సాయి, సునీత, సఫియా శానిటేషన్, పేషంట్ కేర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ప్రజావాణికి 89 ఫిర్యాదులు

(మన మీ వార్త న్యూస్) అక్టోబర్ 12, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నిజామాబాద్ నగరంలోని కలెక్టరేట్ లో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి తో సహా అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.

**89 ఫిర్యాదులు..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 89 ఫిర్యాదులు స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రాజా గౌడ్, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్వో గీత, జిల్లా పరిషత్ సీఈవో సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీవో శ్రీనివాస్ తదితరులు.

## నాయీ బ్రాహ్మణుల కులదైవం శ్రీ ధన్వంతరి దేవుని పరివార్

మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :




చరిత్ర నాయీ బ్రాహ్మణ (వైద్య బ్రాహ్మణ / ధన్వంతరి) సమాజం యొక్క మూల పురుషుడు మరియు కులదైవం శ్రీ మహావిష్ణువు అవతారమైన భగవాన్ శ్రీ ధన్వంతరి స్వామి. ఆరోగ్యాన్ని, ఆయుర్వేదాన్ని ప్రసాదించే దైవంగా ఈ కుటుంబాన్ని (ధన్వంతరి పరివార్) కొలుస్తారు.

1. శ్రీ ధన్వంతరి స్వామి ఆవిర్భావం (పురాణ గాథ)

క్షీరసాగర మధనం: శ్రీమహాభాగవతం ప్రకారం, దేవదానవులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మధించినప్పుడు చివరిగా శ్రీమహావిష్ణువు ధన్వంతరి రూపంలో ఉద్భవించారు.

అమృత కలశ హస్తుడు: ఆయన తన చేతిలో రోగాలను హరించే అమృత కలశాన్ని ధరించి, లోకానికి ఆయుర్వేద వైద్య విద్యను అందించడానికి భూమిపైకి వచ్చారని ప్రతీతి. అందుకే ఈయన్ను ఆయుర్వేద వైద్యానికి మూలపురుషుడిగా భావిస్తారు.

2. ధన్వంతరి పరివార్ ఉ వంశ మూలాలు

వైద్య మరియు శాస్త్ర పరంపర: నాయీ బ్రాహ్మణులను పూర్వ కాలంలో 'ధన్వంతరి బ్రాహ్మణులు', 'వైద్య బ్రాహ్మణులు', 'చరకులు' అని పిలిచేవారు. ప్రాచీన కాలంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్య వృత్తిని, అలాగే శస్త్రచికిత్సలకు అవసరమైన క్షవర సంప్రదాయాన్ని వీరు ప్రారంభించారు.

ప్రముఖులు: ఆయుర్వేద శాస్త్రానికి వెన్నెముక లాంటివారైన చరకుడు, శస్త్రచికిత్స ఆద్యులైన సుశ్రుతుడు వంటి గొప్ప వైద్యులు ఈ ధన్వంతరి వంశ పరంపరలోనే వస్తారని చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

3. ధన్వంతరి పరివార్ ఆరాధన

ఆరోగ్య ప్రదాత: ధన్వంతరి దేవుడిని పూజిస్తే సకల రోగాలు నివారించబడతాయని, దీర్ఘాయువు కలుగుతుందని నమ్ముతారు.

ధన్వంతరి జయంతి: ప్రతి సంవత్సరం ఆశ్వయుజ బహుళ త్రయోదశి (ధన్తేరస్ / దీపావళికి ముందు రోజు) నాడు నాయీ బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహిస్తుంటారు.

**ధన్వంతరి మూలమంత్రం:**

"ఓం నమో భగవతే మహాసుదర్శన వాసుదేవాయ ధన్వంతరయే అమృతకలశ హస్తాయ సర్వరోగ వినాశకాయ త్రైలోక్య నాతాయ శ్రీమహావిష్ణవే నమః"

## పెద్దాపూర్ లో నేడు సమగ్ర భూ సర్వే పై గ్రామసభ

కాసిపేట, అక్టోబర్ 12 (మన మీ వార్త మండల ప్రతినిధి) :

మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాసిపేట మండలంలో సమగ్ర భూ సర్వేపై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నేడు మధ్యాహ్నం 3 గంటలకు దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధి పెద్దాపూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో గ్రామసభ నిర్వహించనున్నట్లు కాసిపేట తహసీల్దార్ సునీల్ కుమార్ దేశ్‌పాండే తెలిపారు. పెద్దాపూర్ గ్రామ రైతులతో పాటు ఆ గ్రామ శివారు భూములకు సంబంధించిన రైతులు గ్రామసభ కు హాజరై సమగ్ర భూ సర్వేపై అవగాహన పొందాలని ఆయన కోరారు. రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని సమష్టిగా ఎదుర్కోవాలి.. తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క






- ప్రపంచ వ్యాప్తంగా తాగునీరు, సాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తే అవకాశం
- నీటి లభ్యతను బట్టి యాసంగి పంటల సాగుపై రైతులు నిర్ణయం తీసుకోవాలి
- ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- మనుషులతో పాటు పశుసంపదను కాపాడుకోవాలి.. మేత, తాగునీరు ఏర్పాట్లు చేయాలి
- కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- గ్రామాల్లో ఉపాధి హామీ పనులను విస్తృతం చేయాలి

మహబూబాబాద్, అక్టోబర్.12

మన మీ వార్త అక్టోబర్ 12 వార్త వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

సూపర్ ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందని, అనేక ప్రాంతాల్లో తాగునీరు, సాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తే పరిస్థితులు ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులతో మాట్లాడి, యాసంగి 2026--27 పంటల సాగు ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మహబూబాబాద్ మండలం ఏటిగడ్డ తండ రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్సంబందిత అధికారులతో హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ. రాష్ట్రంలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోవడం, సాగునీటి లభ్యత పరిమితంగా ఉండటంతో రైతులు యాసంగి 2026--27 పంటల సాగుపై ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. నీటి లభ్యత లేని ప్రాంతాల్లో సాగుకు దూరంగా ఉండాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

సూపర్ ఎల్‌నినో ప్రభావం తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాదని, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతోందని తెలిపారు. అనేక ప్రాంతాల్లో తాగునీరు, సాగునీరు, విద్యుత్ లభ్యతకు సంబంధించిన సమస్యలు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న వనరులను పొదుపుగా వినియోగించుకోవడం, ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవడం అత్యంత ముఖ్యమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వాస్తవాలను అర్థం చేసుకుని, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితిని బట్టి పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. సాగునీరు అందుబాటులో ఉంటుందనే అంచనాతో అధిక నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేసి నష్టపోకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ, రానున్న జూన్ వరకు తాగునీటి అవసరాలను తీర్చేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తాగునీటి పథకాల్లో సమస్యలు తలెత్తితే వెంటనే మరమ్మతులు చేపట్టి, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

సాగునీటి లభ్యత తక్కువగా ఉండటంతో పాటు భూగర్భ జలాలు కూడా గణనీయంగా తగ్గిన నేపథ్యంలో రైతులు సాగు విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు అందించే సూచనలను పాటిస్తూ నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. రైతులకు అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాతావరణ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కష్టకాలంలో మనుషుల అవసరాలతో పాటు పశు సంపదను కూడా రక్షించుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పశువులకు తగినంత తాగునీరు, మేత అందుబాటులో ఉండేలా పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పశువులకు నీటి తొట్లు ఏర్పాటు చేయడంతో పాటు మేత కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కోవడం ఒక్క శాఖతో సాధ్యం కాదని, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కష్టకాలంలో అధికారులకు సహకరించాలని, వారు అందించే సూచనలు, సలహాలను పాటించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అందుబాటులో ఉన్న వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

ఈ క్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం గత ఫిబ్రవరి నుంచే రైతులకు అవగాహన కల్పిస్తోందని తెలిపారు. ముందస్తు అవగాహన, ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రభుత్వం చేసిన ప్రయత్నాల ఫలితంగా సుమారు 10 లక్షల ఎకరాల్లో వరి సాగు తగ్గిందని, మహబూబ్‌నగర్ ప్రాంతంలో కూరగాయల సాగు పెరిగిందని వివరించారు. యాసంగిలో అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుపై రైతులు జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. వరి పంటకు అధిక ధర లభిస్తోందనే ఆశతో సాగు చేస్తే, నీటి కొరత కారణంగా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పప్పుధాన్యాలు, నూనెగింజలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతుల వినియోగాన్ని పెంచేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. రైతులు తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని నమ్మకుండా వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే సూచనలు, అందుబాటులో ఉన్న నీటి వివరాల ఆధారంగా పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో యూరియా, విత్తనాల లభ్యతకు ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

పంటలకు నీటి సరఫరా, విద్యుత్ లభ్యతపై అధికారులు రైతులకు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సమాచారం అందించాలని సూచించారు. ఏ ప్రాంతంలో ఎంత నీరు అందుబాటులో ఉంది, ఎంత విద్యుత్ సరఫరా చేయగలమనే వివరాలను స్పష్టంగా తెలియజేయాలని తెలిపారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా పాత తాగునీటి పథకాలను మరమ్మతులు చేసి పునరుద్ధరించాలని, మిషన్ భగీరథ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినా ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు థర్మల్ విద్యుత్ కేంద్రాలు గరిష్ట సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని, సౌర విద్యుత్ ఉత్పత్తిని మరింత పెంచాలని సూచించారు.

అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ.సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, వర్షపాతం తగ్గి, కరువు పరిస్థితులు మరింత తీవ్రం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. డిసెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు ఈ ప్రభావం మరింత బలపడవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో సాధారణం కంటే 20 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, ఖరీఫ్ సాగు విస్తీర్ణం 15 శాతం తగ్గిందని వివరించారు. పత్తి, వరి పంటలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని, భూగర్భ జలాల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని తెలిపారు. 30 టీఎంసీల సామర్థ్యం ఉన్న సింగూరు జలాశయంలో సుమారు 4 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని పేర్కొన్నారు.

రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 20 వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసినప్పటికీ, దేశవ్యాప్తంగా విద్యుత్ కొరత నెలకొన్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. రైతు భరోసా కింద 75 లక్షల మంది రైతులకు రూ.8,500 కోట్ల నిధులు విడుదల చేశామని, లక్ష ఎకరాలకు స్ప్రింక్లర్లు పంపిణీ చేశామని, ఖరీఫ్‌లో సబ్సిడీ విత్తనాలు అందించామని వివరించారు.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని తాగునీరు, పశువుల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని, 2027 జూన్ వరకు తాగునీటి అవసరాలను తీర్చేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించారు. కృష్ణా బేసిన్‌లో సుమారు 270 టీఎంసీలకు గాను 80 టీఎంసీలు, గోదావరి బేసిన్‌లో సుమారు 100 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జలాశయాల్లోని లైవ్ స్టోరేజీ నీటిని ఈ ఏడాది సాగునీటి కోసం వినియోగించే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

కరువు పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి సమస్యలు తలెత్తకుండా ఉపాధి హామీ పథకం కింద పనులను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. గత ఏడాది రోజుకు సగటున 25 వేల మంది కూలీలు పనులకు హాజరు కాగా, ప్రస్తుతం ఆ సంఖ్య 2.5 లక్షలకు చేరిందని తెలిపారు. నెలాఖరుకు రోజువారీ కూలీల హాజరును 5 లక్షలకు పెంచేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.

ప్రతి గ్రామంలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు పని కల్పించేలా నీటి సంరక్షణ పనులు, చెరువులు, కుంటల్లో పూడికతీత, నీటి నిల్వ నిర్మాణాలు, ఫామ్ పాండ్స్, వ్యక్తిగత, సామూహిక సోక్ పిట్ల నిర్మాణం వంటి పనులను చేపట్టాలని సూచించారు. పశువులకు మేత అందుబాటును పెంచే పనులను కూడా ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టాలని తెలిపారు.

ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించి పనులను పర్యవేక్షించాలని, ప్రతి గ్రామీణ నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. అక్టోబర్ 2న గ్రామ పంచాయతీల్లో రూపొందించిన ప్రత్యేక ప్రణాళికల ఆధారంగా పనులను వేగవంతం చేయాలని, మార్చి 2027 వరకు ఉపాధి హామీ పథకం ద్వారా అదనంగా రూ.6,500 కోట్ల మేర పనులు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.

పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ మాట్లాడుతూ. సింగూరు పరిధిలోని 19 పట్టణాలు, సుమారు 2 వేల ఆవాసాలకు తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీరు డిసెంబర్ 10 వరకు అవసరాలు తీర్చేందుకు సరిపోతుందని, ఆ తర్వాత కూడా సరఫరాలో ఇబ్బందులు రాకుండా రూ.110 కోట్లతో ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించామని, ఈ వారంలో నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని వివరించారు.

ఉపాధి హామీ పథకం ద్వారా ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ల మరమ్మతులు చేపట్టడంతో పాటు, అక్టోబర్‌లో జిల్లాల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కార్యాచరణ అమలు చేస్తామని తెలిపారు.

ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి వరకు దేశవ్యాప్తంగా విద్యుత్ లభ్యత గణనీయంగా తగ్గుతోందని తెలిపారు. నాగార్జునసాగర్, శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రాల్లో గతంలో 3,750 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కాగా, ఈ ఏడాది సుమారు 930 మిలియన్ యూనిట్లు మాత్రమే ఉత్పత్తి అయిందని వివరించారు.

పగటిపూట విద్యుత్ అవసరాలను తీర్చగలుగుతున్నప్పటికీ, రాత్రి పీక్ అవర్స్‌లో కొంత కొరత ఉంటోందని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిని పెంచడంతో పాటు మార్కెట్ నుంచి విద్యుత్ కొనుగోలుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. 3,000 మెగావాట్ల బ్యాటరీ నిల్వతో కూడిన సౌర విద్యుత్ ప్రాజెక్టు, 2,000 మెగావాట్ల రౌండ్-ది-క్లాక్ పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టు, 800 మెగావాట్ల బ్యాటరీ నిల్వ ప్రాజెక్టు సహా నాలుగు ప్రధాన ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాబోయే నెలల్లో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున, రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల సాగు ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ఈ రబీ సీజన్‌లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండించే ప్రత్యామ్నాయ పంటలైన పప్పుధాన్యాలు మినుములు, పెసర్లు, శనగలు, కందులు, అలాగే నూనె గింజల పంటలైన వేరుశనగ, పొద్దు తిరుగుడు, కుసుమలు, నువ్వులు, తదితర పంటలను సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు.

భారత వాతావరణ శాఖ నిపుణురాలు డాక్టర్ ఎ. శ్రావణి మాట్లాడుతూ.. ప్రస్తుతానికి తెలంగాణలో చెప్పుకోదగిన వర్షాలు కురిసే అవకాశం లేదని తెలిపారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈశాన్య రుతుపవనాల ప్రభావం రాష్ట్రంపై చాలా తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అక్టోబర్ నుంచి నవంబర్ వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు, అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ జ్యోతి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ పురుషోత్తం డి.ఎ.ఓ విజయచంద్ర, డిహెచ్ఎస్ఓ జినుగు మరియన్న, డి.ఎం.ఓ నాగార్జున, పశుసంవర్ధక శాఖ అధికారి కిరణ్ కుమార్, తహసీల్దార్ రాజేశ్వర్ రావు, ఇతర సంబంధిత అధికారులు, సర్పంచి, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్‌లో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

- ముత్యంపల్లి రైతు వేదికలో ముఖ్యమంత్రి ప్రసంగ కార్యక్రమం వీక్షణ

కాసిపేట, అక్టోబర్ 12 (మన మీ వార్త మండల ప్రతినిధి) :

రబీ సీజన్‌లో వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, వ్యవసాయ శాఖ మంత్రి సూచించారు. సోమవారం ముత్యంపల్లి రైతు వేదికలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ప్రసంగ కార్యక్రమాన్ని రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రబీ సీజన్‌లో వరి సాగు చేయకూడదనే అంశంపై వివరంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు.





**ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన**

వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. నేల స్వభావం, నీటి లభ్యతను బట్టి తగిన పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ సిఫార్సుల మేరకు కంది, జొన్న, సజ్జ, పెసర, మినుములు, ఆముదం, సోయాబీన్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును పరిశీలించాలని సూచించారు.వర్షాలు, నేలలో తేమ, సాగునీటి లభ్యతను బట్టి విత్తనాలు విత్తుకోవాలని, స్వల్పకాలిక రకాలను ఎంచుకోవాలని, నీటిని పొదుపుగా వినియోగించాలని వివరించారు. వనకాలంలో ఎల్‌నినో పరిస్థితులపై వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన పొందిన రైతులను గుర్తించి, పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ సాగు పద్ధతులను అనుసరించి మంచి ఫలితాలు సాధించిన రైతుల అనుభవాలను ఇతర రైతులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, ఏఈఓ, ముత్యంపల్లి రైతు వేదిక పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

# కాసిపేట హైస్కూల్‌లోనే గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి

- గుండ్లపహాడ్ వద్ద భవన నిర్మాణ పనులు నిలిపివేయాలి

కాసిపేట, అక్టోబరు 12 (మన మీ వార్త మండల ప్రతినిధి) :

కాసిపేట మండలానికి మంజూరైన గురుకుల పాఠశాలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్‌ఎస్) ఆవరణలోనే ఏర్పాటు చేయాలని పలువురు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాల కోసం గుండ్లపహాడ్ సమీపంలో చేపడుతున్న భవన నిర్మాణ పనులను నిలిపివేసి, కాసిపేట ఉన్నత పాఠశాలలో ఇప్పటికే ఉన్న గదులు, క్రీడా మైదానం, ఇతర సౌకర్యాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. సోమవారం కాసిపేట ఉన్నత పాఠశాల భవనాలు, క్రీడా మైదానాన్ని నాయకులు పరిశీలించారు.

**ఐదేళ్లుగా బెల్లంపల్లి లోనే నిర్వహణ**

కాసిపేట మండలానికి మంజూరైన గురుకుల



పాఠశాలను ఇక్కడ ఏర్పాటు చేయకుండా బెల్లంపల్లి కి తరలించి, ప్రైవేటు భవనంలో అద్దె చెల్లిస్తూ ఐదేళ్లుగా నిర్వహిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. పాఠశాలను తిరిగి కాసిపేట కు తీసుకురావాలని విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు గతంలో పలుమార్లు ఆందోళనలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం గుండ్లపహాడ్ సమీపంలో భవన నిర్మాణ పనులు చేపట్టడం వల్ల ప్రజాధనం వృథా అయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

**ఉన్న సౌకర్యాల వినియోగంతో ఖర్చు తగ్గింపు**

కాసిపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్న నేపథ్యంలో, అక్కడి గదులు, క్రీడా మైదానం, ఇతర సౌకర్యాలు నిరుపయోగంగా మారకుండా గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైతే అదనపు గదులు నిర్మించుకోవచ్చని, దీనివల్ల నిర్మాణ వ్యయం తగ్గడంతో పాటు మిగిలిన నిధులను ఇతర అభివృద్ధి పనులకు వినియోగించవచ్చని తెలిపారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గురుకుల పాఠశాలను కాసిపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, కొడప అనంతరావు, , సిరాజ్ ఖాన్, వార్డు సభ్యుడు నిచ్చకొల్ల శంకర్, టీఆర్ఎస్ మండల ఇన్‌ఛార్జి సోదారి సురేష్, కాంగ్రెస్ యువజన నాయకుడు భూక్యా తిరుపతి నాయక్, బన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్ల మండలం ఏర్పడి పదేండ్లు అధికారులకు స్వీట్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు

టేకుమట్ల, అక్టోబర్ 12: (మన మీ వార్త ) :

టేకుమట్ల మండలం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) టేకుమట్ల మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో స్వీట్లు పంపిణీ చేసి దశాబ్ది వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ) కి, వారి సిబ్బందికి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కి, వారి సిబ్బందికి, అలాగే టేకుమట్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కి, పోలీస్ సిబ్బందికి బీఆర్ఎస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేసి మండల దశాబ్ది శుభాకాంక్షలు తెలిపారు.





బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటైన టేకుమట్ల మండలం పదేళ్ల ప్రస్థానంలో ప్రజలకు పరిపాలనను చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించిందని నాయకులు పేర్కొన్నారు. మండల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ టేకుమట్ల మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల ముఖ్య నాయకులు బందెల నరేష్, మారం లింగా రెడ్డి,అఫజల్, సారయ్య, మచ్చ రాజయ్య సర్పంచులు మాట్ల శ్రీనివాస్, రాం ఉమా దేవేందర్ పార్టీ టౌన్ అధ్యక్షులు నిమ్మల స్వామి,బీఆర్ఎస్ యూత్ నాయకులు  ఎండి అక్రమ్, నానవేణి కుమార్, చెలకాని రాకేష్, సోల్లెటి నరేష్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి

టేకుమట్ల అక్టోబర్ 12 మన మీ వార్త ) :

మండలంలోని వెలిశాల గ్రామ కరోబార్ రేవెల్లి సదయ్య ఇటీవల ప్రమాదశరస్తు బైక్ పై నుండి పడి గాయ తీవ్ర గాయాలతో హాస్పటల్లో చికిత్స పొంది తన నివాసానికి వచ్చిన సందర్భంగా  వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుతిప్పిరెడ్డి కృష్ణారెడ్డి. అనంతరం బుర్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు డ్యాగర మల్లేష్ తల్లి డ్యాగర కొమరమ్మ  ఇటీవల మృతిచెందగా  వారి చిత్రమటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి మృతురాలి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.





ఈ కార్యక్రమంలో  చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు,బుర్నపల్లి సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ,  వెంకట్రావుపల్లి సర్పంచ్ పేరుమాండ్ల చంద్రకళ మొగిలి, బండి రవి బోర్నపల్లి ఉప సర్పంచ్ సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు పొన్నమనేని  ప్రవీణ్ రావు వెంకట్రావుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు  చెక్క ఓదెలు, సమ్మెట ఐలయ్య, రేణిగుంట్ల  సమ్మయ్య,గడ్డం నర్సయ్య, వార్డ్ మెంబర్  రేణిగుంట్ల మొగిలి. కొమ్మనవేని కొమురెల్లి  బక్కయ్య  రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వేగవంతం గా పరిష్కరించాలి అదనపు కమిషనర్ జోనా

ప్రజావాణిలో 73 దరఖాస్తుల స్వీకరణ..

మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

GWMC, 12 అక్టోబర్ 2026: ప్రజావాణి దరఖాస్తులను వేగవంతం గా పరిష్కరించాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా అధికారులను ఆదేశించారు.

సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన వింగ్ అధికారులతో కలసి ప్రజల నుంచి 73 దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత విభాగాలకు అప్పగించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

వివిధ విభాగాల వారీగా స్వీకరించిన దరఖాస్తులు: టౌన్ ప్లానింగ్: 35,  ఇంజినీరింగ్: 22 , ఆరోగ్యం, పారిశుధ్యం: 06 , రెవెన్యూ: 06 , నీటి సరఫరా: 04,మొత్తం 73 దరఖాస్తులు

ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్,  డీఎఫ్ఓ శంకర్‌లింగం, సీహెచ్ఓ లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్‌బాబు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అద్వైత సంఘం ఆధ్వర్యంలో రామంతపూర్ అయ్యప్ప స్వామి గుడిలో కరపత్రాల పంపిణీ



రామంతపూర్, అక్టోబర్12( మన మీ వార్త):

కల్లాడి ఆదిశంకరాచార్య మఠం ఉన్నికృష్ణ నంబూద్రి ఆధ్వర్యంలో అద్వైత సంఘం తేదీ 12 డిసెంబర్ 2026 రెండవ శనివారం నాడు అద్వైత సంగమం కోటి నామార్చన కార్యక్రమం జరగబోతుంది. ఈ యొక్క కార్యక్రమానికి గాను నేడు రామంతాపూర్ అయ్యప్ప స్వామి గుడిలో తెలంగాణ రాష్ట్ర మొత్తం ఆహ్వాన యాత్ర నేడు ప్రారంభమైంది. నవంబర్ 21 నుంచి తెలంగాణ మొత్తం రథయాత్ర జరగబోతుంది దీనికి అంకురార్పణగా నేడు మన రామంతపూర్ అయ్యప్ప స్వామి టెంపుల్ లో ఆహ్వాన యాత్ర కాలడి ఆది శంకరాచార్య మఠం సభ్యులతో కలిసి విక్రం రెడ్డి, ఉమాకాంత్ రామంతపూర్ గుడి సభ్యులు మురళీధర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఫణి కుమార్ ప్రహల్లాద,ఏం రాజేష్ ప్రజాపతి,రాజి రెడ్డి,రేవు నరసింహ, నగేష్ గుప్తా,అరుణ్ సాయి,రాము తదితర గురుస్వాములు అయ్యప్ప భక్తులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం డిసెంబర్ 12న జరిగే కోటి నామార్చిన కార్యక్రమాన్ని దిగ్విజం చేయవలసిందిగా ప్రతి ఒక్క గురుస్వాములను అయ్యప్ప స్వామి మాలధారణ చేసే భక్తులను కోరుకుంటున్నాము.

## రైల్వేస్టేషన్ ఆవరణలో మొబైల్ చోరీ నిందితుడి అరెస్ట్ ..

(మన మీ వార్త న్యూస్) అక్టోబర్ 12, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):

నిజామాబాద్ నగరంలోని రైల్వేస్టేషన్ ఆవరణలో మొబైల్ చోరీ నిందితుడిని రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు రైల్వే ఎస్సై సాయిరెడ్డి వివరాలు వెల్లడించారు.



**తనిఖీలు నిర్వహిస్తుండగా..**

నగరంలోని రైల్వేస్టేషన్ ఆవరణలోని 1వ ప్లాట్ ఫాంపై జీఆర్ పీ, ఆర్ పీఎఫ్, ఐడీ పార్టీ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో ప్రశ్నించగా తన పేరు కమరుద్దీన్ గా పేర్కొన్నాడు. పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి విచారించగా గతంలో మొబైల్ చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. అయితే ఇతడిపై గతంలోనూ కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద రూ.16వేల విలువైన ఫోన్ తో పాటు మరో ఐదు ఫోన్లు సైతం  స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం అతడిని న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

- హన్మకొండ ఏసీపీ నరసింహా రావు

ఉన్నత చదువులు చదివిన యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని హన్మకొండ ఏసీపీ నరసింహా రావు పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు దొరకడం సాధ్యం కాదని, ఆసక్తి ఉన్న రంగాలలో ఉపాధి అవకాశాలను వెతుక్కొని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ కొంత మంది అద్భుతాలు సాధిస్తున్నారని, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా యువతులు స్వయం ఉపాధి వైపు ముందుకు రావటం సంతోషం అన్నారు. చేసే పనిలో నైపుణ్యం, నిబద్ధత కలిగి ఉండాలని, సమస్యలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని నిలబడాలని కోరారు. సోమవారం హన్మకొండలో టీ 24 షాప్ ప్రారంభం అనంతరం ఐటీ ఉద్యోగాలు వదిలి స్వయం ఉపాధిని ఎంచుకున్న యువతులను ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, నిర్వాహకురాలు మారేపల్లి రమ్య తదితరులు పాల్గొన్నారు.



## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పేయిని కలిసిన లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ థౌసండ్ పిల్లర్స్ ప్రతినిధులు

మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిది :

హన్మకండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో  కలిసి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ థౌంజండ్ ఫిల్లర్స్   కృక్షాన ప్రత్యేక జ్ఞాపక తో పాటు జిల్లా గవర్నర్ సుధాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రూపొందింపజేసిన జిల్లా డైరెక్టర్ని కూడా బహుకరించడం జరిగింది.ఇటీవల జర్నలిస్టు హనరింగ్ కార్యక్రమం వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించి పూర్వ డిపిఆర్వోలతో పాటు దశాబ్దాలుగా జర్నలిజం రంగంలో క్రుషి చేసిన అనేకమంది సీనియర్  జర్నలిస్టులను లయన్స్ క్లబ్ జిల్లా  320Fగవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి నేత్రుత్వంలో సీనియర్ జర్నలిస్టు ప్రోగ్రాం కమిటి చేర్మన్ లయన్  పి.వి.మదన్ మోహన్ అద్యక్షతన సత్కరించిన సంగతి విధితమే.



ఈ కార్యక్రమంలో మన క్లబ్ నాయకులు నరేందర్ పివి మదన్మోహన్తోపాటు క్లబ్ అధ్యక్షులు వైద్యం రాజగోపాల్, వేణుమాధవ్ లు పాల్గొన్నారు.

## గ్యార్మీ షరీఫ్ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి కొండా సురేఖ.

మన మీ వార్త అక్టోబర్ 12 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

వరంగల్ మండి బజార్ లోని జెండాల దగ్గర నిర్వహించిన “గ్యార్మీ  షరీఫ్” వేడుకలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు మరియు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే శ్రీమతి కొండా సురేఖ గారు పాల్గొన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని అల్లాహ్ ను మాజీ మంత్రి కొండా సురేఖ గారుప్రార్థించారు.



## ధాన్య పరిశ్రమ ఎదుట సర్పంచ్,గ్రామస్తుల ఆందోళన

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (12):**



రైతులు పండించిన మక్కలను కొనుగోలు చేయాలని కోరగా పరిశ్రమ సిబ్బంది అసభ్య పదజాలంతో దూషించారని ఆరోపిస్తూ గ్రామస్తులతో కలిసి సర్పంచ్ అయ్యగారి యాదగిరి పరిశ్రమ ఎదుట ఆందోళనకు దిగారు.ఈ ఘటన శివ్వంపేట మండల పరిధిలోని శభాష్‌పల్లి సుగుణ దాన పరిశ్రమ ఎదుట సోమవారం చోటుచేసుకుంది.

ఈ సందర్భంగా సర్పంచ్ అయ్యగారి యాదగిరి మాట్లాడుతూ.. ఏలినో ప్రభావంతో రైతులు పండించిన మక్కలు పరిమాణంలో చిన్నవిగా ఉన్నాయని,వాటిని కొనుగోలు చేయాలని పరిశ్రమ యాజమాన్యాన్ని కోరినట్లు తెలిపారు. అయితే తమ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోకుండా పరిశ్రమ సీనియర్ మేనేజర్ హరిప్రసాద్ అసభ్య పదజాలంతో దూషించారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు.

రైతులు పంటలు పండించేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నాణ్యత, పరిమాణంలో మార్పులు వస్తుంటాయని పేర్కొన్నారు.

ఈ ఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ సర్పంచ్,గ్రామస్తులు సుమారు రెండు గంటల పాటు పరిశ్రమ ఎదుట కూర్చొని ఆందోళన నిర్వహించారు.హరి ప్రసాద్ తమకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని సర్పంచ్ యాదగిరి డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న ఎస్ఐ మధుకర్ రెడ్డి సిబ్బందిని ఘటన స్థలానికి పంపించి మంగళవారం పరిశ్రమ యజమానితో క్షమాపణ చెప్పిస్తానని చెప్పడంతో ఆందోళన నిర్మించినట్లు సర్పంచ్ యాదగిరి తెలిపారు. పరిశ్రమ సీనియర్ మేనేజర్ హరిప్రసాద్ ను సంప్రదించగా నేరుగా రైతుల నుంచి మొక్కజొన్నలను కొనేందుకు పరిశ్రమ యజమానీ దళారుల నుంచి కొనుగోలు చేయాలని తమకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడిగా కడ మంచి శివ

**- అట్టడుగు వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యంగా బీజేపీ ముందడుగు**



**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 మీ వార్త :**

వనపర్తి జిల్లా న్యూస్ : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎస్సీ మోర్చా వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడిగా కడ మంచి శివ ఎన్నికయ్యారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కాంత్రి కుమార్ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.అణగారిన వర్గాలకు రాజకీయంగా ప్రాధాన్యత,సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యత కల్పించేందుకు బీజేపీ నాయకత్వం కృషి చేస్తోందని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. వివిధ మోర్చాల్లో బాధ్యతలు కల్పిస్తూ ఆయా వర్గాలకు నాయకత్వ అవకాశాలు అందిస్తున్నట్లు తెలిపాయి.జిల్లా స్థాయిలో మోర్చాల కమిటీల ఏర్పాటు,రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అధ్యక్షతన, వనపర్తి జిల్లా బీజేపీ అధ్యక్షుడు డి. నారాయణ నాయకత్వంలో జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మోర్చాలకు సంబంధించిన కమిటీల ఏర్పాటు పూర్తయినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యం,రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించాలనే లక్ష్యంతో రాష్ట్ర నాయకత్వం పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతోందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కడ మంచి శివ పార్టీ అభివృద్ధికి, ఎస్సీ వర్గాల సంక్షేమానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించాయి....

## రాజ్యాంగ సంస్థలను దూషించడం దారుణం

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ఇండ కూటమి నేతలు చేపట్టిన నిరసనపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని, అయితే రాజ్యాంగ సంస్థలను బహిరంగంగా దూషించడం మాత్రం ఖండించదగిన విషయమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ దిశానిర్దేశం లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆ పార్టీ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించాలంటే బాధ్యతాయుతంగా వ్యవహరించే నాయకత్వం అవసరమని అన్నారు. సోమవారం ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో కిరణ్ రిజిజు పోస్టు చేశారు. నిరసన తెలిపే హక్కును ఎవరూ ప్రశ్నించలేరని, కానీ రాజ్యాంగ సంస్థలను దూషించడం సరికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన పనితీరును మెరుగుపరుచుకోవాలంటే ఏడాదిలో 200 రోజులు సెలవులు తీసుకోకుండా, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడు ఉండాలని వ్యాఖ్యానించారు. ఆ కామెంట్స్? లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించినవిగా భావిస్తున్నారు. రాహుల్ తరచూ విదేశీ పర్యటనలకు వెళ్తారంటూ బీజేపీ గతంలో పలుమార్లు విమర్శలు చేసిన నేపథ్యంలో రిజిజు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**ఇండీ కూటమి నేతల ర్యాలీ**

మరోవైపు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీలు ఆందోళన కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో ఇండీ కూటమి నేతలు సోమవారం సుప్రీంకోర్టు వైపు ర్యాలీ చేపట్టారు. ఎన్నికల సంఘం తీరును ప్రశ్నిస్తూ, ఓటు చోరీ ఆరోపణలపై న్యాయపోరాటం చేయాలనే ఉద్దేశంతో ఆ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ ర్యాలీలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పాల్గొన్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ సహా ఇతర ఇండీ కూటమి నాయకులు కూడా ర్యాలీలో పాల్గొన్నారు. అఖిల భారత విద్యార్థి సంఘం (ూ×ూూ) అధ్యక్షురాలు నేహా బోరా సైతం రాహుల్, ప్రియాంకలతో కలిసి నడిచారు. ఆ ర్యాలీకి 'ప్రజాస్వామ్యం కోసం మార్చ్' అని పేరు పెట్టారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించకూడదని విపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు.

**సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు**

ఇక జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పిటిషన్ దాఖలు చేసింది. రాహుల్ గాంధీ ర్యాలీలోనే ఆగిపోవడంతో న్యాయస్థానానికి రాలేకపోయారు. దీంతో ఆయన తరఫున న్యాయబృందమే పిటిషన్ దాఖలు చేసింది. అంతకుముందు, ఓట్ల చోరీ అంశాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌వద్ద లేవనెత్తాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఇందుకు సంబంధించి విజ్ఞాపన పత్రం సమర్పించేందుకు తమకు సమయం ఇవ్వాలని సీజేఐని అభ్యర్థించింది. అయితే, ఇందుకు సీజేఐ తిరస్కరించారు. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న అంశాన్ని విపక్షాలతో చర్చిస్తే అది చట్టవిరుద్ధమే అవుతుందని జస్టిస్ సూర్యకాంత్ విపక్షాలకు లేఖ రాశారు.

## టేకుమట్ల టియుడబ్ల్యూజె నూతన కమిటీ ని సన్మానించిన

**- జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్**

